నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శుక్రవారం | ఫిబ్రవరి 7, 2025 | www.navatelangana.com

బాలిక ఆత్మహత్యపై విచారణ జరిపిస్తాం

- బాలిక కుటుంబాన్ని ఆదుకుంటాం
- జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి,ఎస్పీ జానకి



నవతెలంగాణ బాలానగర్

బాలిక ఆత్మహత్య అన్ని విధాల విచారణ జరిపిస్తామని మహ బూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి,ఎస్పీ జానకి అన్నారు. మహబూ బ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలో గల బాలికల గురుకుల పాఠశాలలో ఆరాధ్య (16). 10వ తరగతి చదువుతున్నది.బాలిక గురువారం ఉదయం 7:30 గంటలకు ఆత్మహత్యకు పాల్పడ్డారని దీనిని పకడ్బందీగా విచారణ జరిపిస్తామని అన్ని విధాల కుటుంబాన్ని ఆదుకుంటామని జిల్లా అధికారులు అన్నారు.బాలిక శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వాస్పతికి తరలించారు. అనంతరం పాఠశాలను జిల్లా అధికారులు పరిశీలించారు. బాలిక కుటుంబానికి నాగర్‌కర్నూల్ జిల్లాలో కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తూ తగినంత ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు. బాలిక నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం చుక్కనపల్లి గ్రామానికి చెందిన మృతురాలు గత నాలుగు సంవత్సరాల నుండి ఇదే పాఠశాలలో విద్యను అభ్యసిస్తుందని తెలిపారు.జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనంతరెడ్డి తక్షణమే తమ కార్యకర్తలతో రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు . కార్యక్రమంలో జిల్లా ఓటీసీ సెల్ చైర్మన్ తిరుపతి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేశ్వర రెడ్డి. పలువురు టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

బాలిక కుటుంబానికి రూ.25 లక్షలు ఆర్థిక సాయం అందించాలి
- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్, బీఎన్ఎస్ నాయకులు

బాలానగర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ బాలికల వసతి గృహంలో గురువారం ఉదయం ఆత్మ హత్యకు పాల్పడిన బాలికకు కుటుంబానికి కుటుం బానికి 25 లక్షల ఎక్స్‌గ్రేసియా చెల్లించాలి బాలానగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల గురుకుల హాస్టల్ ఆత్మహత్య చేసుకున్న ఆరాధ్య 10 వ తరగతి కుటుంబానికి తక్షణమే 25 లక్షల ఎక్స్‌గ్రేసియ చెల్లించి న్యా యం చేయాలని **ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్**,బిఎన్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దమ్ శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి సంవ త్సరం అయినా ఇంత వరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం దురదృష్ట కరమన్నారు. తెలంగాణా రాష్ట్రం లో అనేక మంది విద్యార్థులు చనిపోతుంటే కనీస జాగ్రత్తలు తీసుకోకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పైన ఉన్న అవగాహన విద్యా రంగం పైన ఈ ముఖ్య మంత్రీ కీ లేకున్నా విద్యా శాఖను తన వద్దా పెట్టుకోవటం ఏమిటని ఎద్దేవా చేశారు. గురుకుల్ పాఠశాల, కళాశాల లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దం శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మళ్ళీ జరిగితే ఆందోళన కార్య క్రమాలు చేపట్టుతామని హెచ్చరించారు..

ఆజాం అలీ కి ఘన సన్మానం

నవతెలంగాణ- గండీడ్

ఉమ్మడి గండీడ్ మండలంలోని మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న మహ మ్మద్ ఆజాం అలీ ఎస్సైగా ప్రమోషన్ పొంది,బదిలీపై నాగర్ కర్నూల్ జిల్లాకు వెళ్తున్న సందర్భంగా గురువారం స్టేషన్ ఎస్ఐ శేఖర్ రెడ్డి,సిబ్బంది ఘనంగా సన్మాని ంచారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాకు బదిలీపై వెళ్తున్న ఆజాం అలీ అక్కడ కూడా మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-గండీడ్

మండలంలోని రంగారెడ్డిపల్లి వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను గురువారం పట్టుకు న్నట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.అక్రమ ఇసుకను తరలిస్తున్నారని సమా చారం మేరకు ఇసుకట్రాక్టర్ నుపోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమాని కేశవులు పైకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.అనుమతులు లేకుడా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

1- 19ఏళ్ళ వారికి నులిపురుగుల మాత్రలు వేయాలి : ఎంపీడీఓ



నవతెలంగాణ- నవాబ్ పేట

1-19ఏళ్ళ వారికి నులిపురుగుల మాత్రలు వేయాలని ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10న జరగ బోయే జాతీయ నులి పురుగుల నిర్మూ లన దినం పురస్కరి ంచుకొని నవాబు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రావణ్ కుమార్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మండలంలోని అందరూ అంగన్వాడీ టీచర్లకు కార్యక్రమం గురించి ట్రైనింగ్ ఇచ్చి పలు రకాల సూచనలు సలహాలు పాటించాలని ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమాన్ని అందరూ సహకరించి దిగ్విజయం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమానికి అన్ని పాఠశాలల్లో ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. మండలంలో1- నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లల సంఖ్య 12182 ఉన్నారు.ఈనెల 10న అందరికీ ఈ యొక్క ఆల్బెండజలు నులి పురుగుల నివారణ మాత్ర అందించడం జరుగు తుందన్నారు. ఎవరైనా మిగిలిపోయిన వారు ఉంటే ఈనెల 17వ తారీఖున మాప్ అప్డేట్గా పరిగణిస్తూ వాళ్లందరికీ టాబ్లెట్లు అందిస్తామని తెలియ జేశారు.ఎలాంటి ప్రతికూల పరిస్థితులు ఏర్పడిన తమకు సమాచారం అందిం చాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాసులు ఎంఈఓ నాగ్యనాయక్, ఏపీఎం జీవరత్నం, ఏపీఓ జ్యోతి, వైద్య సిబ్బంది రాములు, బాలమ్మ, శ్రీనివాసులు, విజయ, జయశీల,రాఘవేందర్, బాలమ్మ ,శరభలింగం, భవానీ సింగ్, వాహబ్ కేజియా,అంగన్వాడీ కార్యకర్తలు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఎంహెచ్ఎస్ఆర్‌బి నోటిఫికేషన్ లో పోస్టుల సంఖ్య పెంచాలి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

గత ప్రభుత్వం రెగ్యులర్ ఏఎన్ఎం పోస్టుల భర్తీ కోసం విడుదల చేసిన ఎం.హెచ్.ఎస్. ఆర్.బినోటిఫికేషన్ ను సవరించి అదనపు పోస్టులను ప్రభుత్వం మానవత దృక్ప థంతో పెంచి సెకండ్ ఏఎన్ఎం లకు న్యాయం చేయా లని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూని యన్ (ఏఐటియుసి)రాష్ట్ర కార్యదర్శి పి సురేష్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టి అనంతరం జిల్లా వైద్యశాఖ అధికారి (డిఎంహెచ్వో) డాక్టర్ కృష్ణకి డిమాండ్ నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా సిహెచ్ సి,యూ పీ హెచ్ సి లలో సెకండ్ ఏఎన్ఎంలు రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం సెకండ్ ఏఎన్ఎమ్ లకు తీవ్రని నష్టం చేసిందని దానికి నిరసనగా సెకండ్ ఏఎన్ఎంలు రాష్ట్రవ్యాప్తంగా అనేక దఫాలుగా నిరవధిక ఆందోళనలు సమ్మెలు నిర్వహించారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం 2023లో సెకండ్ ఏఎన్ఎం సమస్యలపై త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసిందని అన్నారు. అయినా సెకండ్ ఏఎన్ఎమ్ లకు న్యాయం జరగలేదని వాపోయారు. ఎన్నికల సమయంలో నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సెకండ్ ఏఎన్ఎంల సమస్యలను పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. లేనిచో ఈనెల 17 నుండి రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెకు దిగడం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎం యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయమ్మ, జిల్లా అధ్యక్షురాలు గిరిజా రెడ్డి, నాయకులు,సెకండ్ ఏఎన్ఎం సిస్టర్స్ ఎల్లమ్మ, భాగ్య, సుజాత, శోభ రాణి,అంజమ్మ,కృష్ణ వేణీ,జానకి,చంద్రకళ,సుగుణమ్మ, రేణుక,సునిత, శ్రీదేవి,రాణి,లక్ష్మి,భాగ్య తదితరులు పాల్గొన్నారు.

రెయిన్బో వెంచర్ల అక్రమాలపై చర్యలు తీసుకోవాలి : మాజీ ఎంపీపీ సుదర్శన్



నవతెలంగాణ- మిడ్జిల్

మండల కేంద్రంలో 227 సర్వే నెంబర్లు 12 ఎకరాల భూమిని వెంచర్ గా చేసి 65 ప్లాట్ చేసి కొంతమంది పేద ప్రజలు కొనుగోలు చేశారు. 2018లో భూమి ప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా ఇట్టి భూమిని ప్లాటుగా ,ఇల్లుగా గత ప్రభుత్వం ధరణిలో పొందపరిచారు. కొంతమంది లబ్ధిదారులు ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారు. కానీ కొంతమంది దళారులు వ్యవసాయ భూమిగా చూపించి అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన బ్రోకర్లపై కఠినమైన చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీపీ సుదర్శన్, స్థానిక నాయకులు సురేష్, రవీందర్, వరుణ్ రాజ్, రవి, గురువారం తహసీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సుదర్శన్ మాట్లాడుతూ, కొంతమంది దళారులు అధికారులతో కుమ్మక్కై అక్రమ రిజిస్ట్రేషన్ చేయించారని, వారి పైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. చట్టానికి వ్యతిరేకంగా భూమిని కొనుగోలు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి డిమాండ్ చేశారు.

అసమ్మతి రాగం..!

- పనులు జరగట్లేదని అలక
- ఆ పదిమంది సమావేశంపైనే చర్చ
- జడ్చర్ల ఎమ్మెల్యేనే కుంపటి రాజేశాడని ఊహాగానాలు
- సీఎంతో సమావేశం అవుతున్న ఎమ్మెల్యేలు
- ఉమ్మడి జిల్లాలో ఆసక్తికరమైన చర్చోపచర్చలు

నవతెలంగాణ మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

గతేడాది డిసెంబరులో జరిగిన శాసన సభ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లా నుంచి 12 మంది ఎమ్మెల్యేలు గెలుపొందారు. అలంపూర్, గద్వాల నియోజకవర్గాల నుంచి బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. ఆతర్వాత కొద్దిరోజుల తర్వాత గద్వాల నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. ఇప్పుడు అలంపూర్ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ నుంచి గెలిచిన విజయుడు మాత్రమే బీఆర్ఎస్‌లో ఉన్నారు. కాంగ్రెస్‌లో చేరి ఉమ్మడి జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలోనే పార్టీ విజయం కోసం కృషి చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు. మాట చెల్లుబాటు కావడం లేదని ఆయన అసహనంతో ఉన్నాట్లు పలువురు చర్చించుకున్నట్లు తెలుస్తోంది. మరో ముఖ్యమైన సంఘటన ఏమంటే గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని పార్టీలోకి తీసుకరావడానికి మంత్రియే కారణమని ఇంత చేసినా పార్టీలో తనకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని తెలుస్తోంది. ఇక నాగర్‌కర్నూల్, జడ్చర్ల, మహబూబ్‌నగర్‌లతో పాటు మరో తెలంగాణ వ్యాప్తంగా మరో ఏడు మంది ఎమ్మెల్యేలు రహస్యంగా సమావేశమైయ్యి సుదీర్ఘంగా చర్చించుకున్నట్లు సమాచారం.వీరంతా సమావేశంలో అనేక విషయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి బడ్జెట్ అడిగితే కొందరు మంత్రులు పెడచెవిన పెడుతున్నారని అంటున్నారు. కనీసం తాగునీటి నిధులు, సీసీ రోడ్లు, పక్కా భవనాలు అసంపూర్తంగా ఉన్నా.. ప్రాజెక్టుల నిర్మాణం కోసం డబ్బులు అడిగితే ఇవ్వకుండా మోహం చాటేస్తున్నారని లోలోపల కుములుతున్నట్లు తెలుస్తోంది. ఇంకొందరు అయితే తనకు మంత్రి పదవి ఇవ్వాలని తెగేసి చెబుతున్నట్లు తెలుస్తోంది.ఇంటిని వెండి, బంగారుతో తీర్చిదిద్దుకున్న ఎమ్మెల్యే తను ఇంకా సంపాదించుకోవాలన్న తపనతో ఆయన వైరం పెంచుకున్నారు.ఆయన తీరు స్వపక్షంలో విపక్షంగా మారారని తెలుస్తోంది. ప్రోటోకాల్ వద్దన్న ఆయన ఆతర్వాత వెనక్కి తగ్గారు. తిరుమల దర్శనం విషయంలోనూ.. ఆయన వార్తలకెక్కారు. ఫార్మ కంపెనీ తగలపెడుతానని హెచ్చరించారు. ఆయనపై నక్సలైట్ల బెదిరింపుల పోస్టర్లు సైతం వివాదాస్పదం అయ్యాయి. ఈయన చివరికి మంత్రి పదవి రావాలని ఆయన కోరుతున్నారు. అనేక వివాదాలలో చిక్కుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే చివరికి 10 మంది ఎమ్మెల్యేలతో కలిసి ఓ హోటల్‌లో రహస్య సమావేశం ఏర్పాటు చేశారు.కాంగ్రెస్‌లో అసమ్మతి రాగం అధికం అమయ్యింది.రాష్ట్రంలో కాంగ్రెస్ మనుగడ ప్రశ్నార్థకంగా మారే అవకాశాలున్నాయి.



నలుగురు నవ్వినట్లే ఉందని నా రుమాలు కుదిరినట్లే ఉందన్న సామెత కాంగ్రెస్‌కి సరిగ్గా సరిపోతుంది. ముఖ్యమంత్రులను మార్చడం మంత్రిమండలి రాజీనామా చేయడం, అసెంబ్లీ రద్దు చేయడం కాంగ్రెస్‌లో సర్వసాధారణం. పదేళ్ల బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఇటువంటి చర్చ జరగలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి పార్టీలో అసమ్మతి మొదలయ్యింది. వారం రోజుల క్రితం ఓ ప్రధాన ఫామ్‌హౌజ్‌లో ఏర్పాటు చేసిన రహస్య సమావేశంలో ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే సారధ్యంలో సమాలోచనలు జరిగినట్లు వార్తలు వెలువడ్డాయి. నాటి నుంచి ఆ ఎమ్మెల్యే అటు నియోజకవర్గానికి ఇటు ప్రజలకు దూరంగా ఉంటున్నారు. కనీస పేపరు ప్రకటనలు సైతం ఇవ్వకపోవడం వల్ల జిల్లాలో ఏమి జరుగుతుందోనన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

విందు భోజనం అంటేనే వెళ్లాం



మేము విందు భోజనం అంటేనే వెళ్లాం. అక్కడ రాజకీయాల గురించి ఏమీ మాట్లాడలేదు. సాధారణంగా అభివృద్ధి జరుగుతున్న తీరుపై చర్చించుకున్నాం తప్ప ఎక్కడా అసమ్మతి అనే మాటే రాలేదు. విందు సందర్భంగా ఓ మీడియా ప్రతినిధి ఉండి రాద్ధాంతం చేశాడు తప్ప అక్కడ ఎటువంటి విమర్శలు, ప్రతివిమర్శలు చేయలేదు.

కూచుకుళ్ల రాజేశ్వర్‌రెడ్డి,
ఎమ్మెల్యే నాగర్‌కర్నూల్

లక్ష సెల్ఫీలే విద్యార్థుల లక్ష్యం కావాలి

- సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ







నవ తెలంగాణ మహబూబ్ నగర్

పేదలు, కష్టజీవులు, కార్మికులు,, శ్రామిక వర్గాల గుండెల్లోకి దూసుకుపోయేలా పాటలు నేటి తరం కవులు రచయితలు కళాకారులు అల్లాలని ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. గురువారం జిల్లా జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాలు ఉత్సాహంగా విజయవంతంగా ముగిసినట్లు సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాల వేదిక ప్రధాన కార్యదర్శి వి కురుమూర్తి ప్రకటించారు. నేడు ప్రారంభ సభకు అధ్యక్షులు బెక్కెం జనార్ధన్ అధ్యక్షత వహించగా ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ మా నాన్న సుద్దల హనుమంతరావు పేరుతో జరుగుతున్న ఈ ఉత్సవాలలో పిల్లలు పాడు తున్న పాటలు నాటికలు చూస్తుంటే పిల్లలు కాదు పిడుగుల కనిపిస్తున్నారని తెలిపారు. ఈ పాలమూరు నేల ఎన్నో కష్టాలు, కన్నీళ్లు నుంచి కవిత్వం కళాకారులు కవులు పుట్టారని గుర్తుచేశారు. ఉమ్మడి జిల్లాలోని గద్వాల ప్రాంతంలో నేను మొట్టమొదటిసారిగా కవి సమ్మేళనంకు వస్తే స్వాగతానికి పరిచిన ఎర్రటి కార్పెట్ మడత పెడుతూ కళాకారు నడుచు వస్తున్న దశ్యం ఆడవాళ్ళ నుదుటిపై ఎర్రని తిలకంలా కనిపించిందని వారు అభివర్ణించారు. ఆనాటి నిజం నిరంకుశ సర్కార్ వ్యతిరేకంగా పాటల రూపంలో ఎలుగెత్తిన చైతన్యం నేటి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కనిపించిందన్నారు. రాజకీయ పాలకులకు ఇష్టం లేకపోయినా కళారంగం నుంచి ప్రశ్నించే గొంతులకు ఎమ్మెల్సీ లుగా ఇస్తున్న దశ్యాలు మనం చూస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే ఆనాడు ఆదినారాయణ రెడ్డి నేటి గోరంటి వెంకన్న ఈ జిల్లాకు చెందిన వ్యక్తులు కావడం గర్వంగా ఉందన్నారు.ఈ జిల్లాకు చెందిన సురావరం ప్రతాప్ రెడ్డి కవిత్వం మొదలుకొని పల్లె గేయాల వరకు పాడుతున్న అనేకమంది కళాకారులు కవులు ఇక్కన్నుంచే వచ్చారని ఆయన గుర్తు చేశారు. కల ఒక అద్భుతమైన జీవనశైలి వ్యక్తులు వెళ్లిపోయిన వారి జ్ఞాపకాలు తరతరాలుగా నిలిచిపోతాయని తెలిపారు. పాలమూరు గడ్డపై జరుగుతున్న ఉత్స వాలను చూస్తుంటే 43 సంవత్సరాల తర్వాత సుద్దాల హనుమంతరావు లక్ష్యం ఇంకా బతికే ఉందని అనిపిస్తుందన్నారు. కార్యక్రమంలో టీపీ ఎస్‌కే రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు , వేదిక ప్రధాన కార్యదర్శి వి కురుమూర్తి, సుద్దాల హను మంతు సాంస్కృతిక ఉత్సవాల వేదిక గౌరవ అధ్య క్షులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి డాక్టర్ రామ్మోహన్ గౌరవ సలహాదార్ ఎస్ జగపతిరావు, డాక్టర్ ప్రతిభ, వేదిక ఉపాధ్యక్షులు ఎం కురుమయ్య, ఆర్ ప్రమోద్ కుమార్, వి పద్మ, కార్యదర్శులు ప్రశాంత్, భరత్ , తదితరులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న డీసీఎంను ఢీ: ఇద్దరు మృతి



నవతెలంగాణ -మహబూబ్ నగర్

ద్విచక్ర వాహనంపై నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ ఆగి ఉన్న డీసీఎంను ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన మహబూబ్నగర్ మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం తెల్లవారుజామున రెండు గంటలకు చోటుచేసుకుంది. ఈ ఘటనపై రూరల్ సీఐ ఏజాజుద్దీన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణపేట జిల్లాకు చెందిన శశాంక్ (19) బీఎస్సీ రేడియాలజీ మొదటి సంవత్సరం,నల్గొండ జిల్లా నాంపల్లి గ్రామానికి చెందిన జ్ఞానేశ్వర్ (19) బీఎస్సీ రెస్పిరేటరీ కోర్సుల్లో మహబూబ్ నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదువుతున్నారు.అయితే గురువారం రాత్రి రెండు గంటల సమయంలో ఆ ఇద్దరు యువకులు ప్రభుత్వ ఆసుపత్రి వెనకాల ఉన్న తమ రూము నుండి న్యూటౌన్ లో గల మెడికల్ హాల్ కు ద్విచక్ర వాహనంపై అతివేగంగా వెళుతూ ఆగి ఉన్న డీసీఎంను ఢీ కొట్టగా ఇద్దరు అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొని మృతులను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. అంతేకాక రోడ్డు పక్కన ఎలాంటి ఇండికేటర్లు వేయకుండా నిర్లక్ష్యంగా డీసీఎం ఆపిన డ్రైవర్ పై కూడా కేసు నమోదు చేశామని సిఐ వెల్లడించారు.అనంతరం సిఐ మాట్లాడుతూ... వాహన దారులు ఎవరు కూడా నిర్లక్ష్యంగా డ్రైవింగ చేయరాదని ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానా

- ఎస్ఐ శేఖర్ రెడ్డి

నవ తెలంగాణ-గండీడ్

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శేఖర్ రెడ్డి అన్నారు.గురువారం పలువురు వాహనదారులకు దేశాయిపల్లి ఎక్స్ రోడ్ చౌరస్తాలో బ్రీతింగ్ అనలైజర్ ద్వారా శ్వాస పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వాహన దారులను ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూమద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఇతర వాహనదారులు కూడా ఇబ్బందులు పడతారని అన్నారు.ఇకపై ప్రతిరోజు ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తామని దొరికిన వారిని చట్టరీత్యా శిక్షిస్తామనిఅన్నారు, డ్రైవర్లు విధి నిర్వహణలో భాగంగా ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదని వారిని నమ్ముకున్న వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత ఉందని గుర్తించాలని అన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన దేశాయిపల్లి గ్రామానికి చెందిన మాల గోవిందయ్యను కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ శశిధర్ రెండు రోజుల జైలు శిక్ష రెండువేల జరిమానా విధించారు.

నేటి నుంచి మన్యంకొండ బ్రహ్మోత్సవాలు



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

నేటి నుండి మార్చి 16 వరకు నిర్వహించనున్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ విజ యేందిర బోయి అధికారులను ఆదేశించారు. గురువారం బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల విషయమై మన్యంకొండ శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అధికారులతో సమావేశం నిర్వహి ంచి ఏర్పాట్లను సమీక్షించారు .అనంతరం దేవాలయం వద్ద ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. తొలుత సమావేశంలో బ్రహ్మోత్సవాలకు ఆయా శాఖలు ద్వారా చేసిన ఏర్పాట్లను ఆమె సమీక్షించారు.జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ బ్రహ్మోత్సవాలు భాగంగా ముఖ్యమైన రోజులైన ఫిబ్రవరి 12 న స్వామి వారి గరుడ వాహన సేవ, రథోత్సవం అలాగే ఫిబ్రవరి 26 మహా శివరాత్రి, మార్చి 14 న శ్రీ అమ్మ వారి తిరు కళ్యాణోత్సవం, రాత్రికి గరుడ వాహన సేవ,విమాన రథోత్సవం ముఖ్యమైన రోజుల్లో భక్తులు అధిక సంఖ్యలో రానున్నందున.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ తరపున అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ తగినన్ని బస్సులు నడపాలన్నారు.బ్రహ్మోత్సవాలు ముఖ్యమైన రోజులు ఫిబ్రవరి 12 రాత్రి,13 న స్వామి వారి గరుడ వాహన సేవ,రథోత్సవం సందర్భంగా కొండ పైకి ఫిట్నెస్ ఉన్న మినీ బస్సులు నిరంతరంగా నడ పాలని అర్‌టిసి అధికారులకు సూచించారు., వైద్య ఆరోగ్యశాఖ తరపున కొండపైన, కొండ దిగువన అలివేలు మంగతాయారు దేవాలయం వద్ద ప్రత్యేక మెడికల్ క్యాంపు,డాక్టర్లు, మందులు ఏర్పాటు చేయాలన్నారు. ట్రాన్స్కో ద్వారా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, జనరేటర్ ఏర్పాటు చేయాలన్నారు. అగ్నిమాపక శాఖ ద్వారా కొండపైన, దిగువన అవసరమైన అగ్నిమాపక సాధనాలతో సిద్ధంగా ఉండాలన్నారు.5 కిలోమీటర్ల పరిధిలో మద్యపానాన్ని నిషేధించాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఆర్‌అండ్‌బి ద్వారా అవసరమైన బారికేడింగ్ ఏర్పాటు చేయా లన్నారు.గ్రామీణ నీటి సరఫరా శాఖ భక్తులకు అవసరమైన తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని,శానిటేషన్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బందిని ఏర్పాటు చేసి ఎప్పటి కప్పుడు పారిశుద్ధ్య సమస్య తలచకుండా చూడాలని డీపీఓను ఆదేశించారు.దేవాలయం వద్ద ఏర్పాటు చేసే దుకాణాలలో అమ్మే తిను బండారాలు,ఆహార పదార్థాలు ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీ నిర్వహించాలని సూచించారు.కొండపైకి వెళ్లే భక్తులకు ఇబ్బంది లేకుండా స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్పీ రాములు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరాజు జిల్లా అధికారులు, సమావేశానికి హాజరయ్యారు.

ఉమ్మడి పాలమూరు జిల్లా సాగు, తాగు నీటి అవసరాలు తీర్చండి



నవ తెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, నీటి పారుదల శాఖ మంత్రి డీకే శివకుమార్ కు మంత్రులు జూపల్లి కృష్ణారావు, శ్రీధర్ బాబు విజ్ఞప్తి. మంత్రుల వెంట ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, గవినోళ్ల మధుసూదన్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఉన్నారు.నీటి ఇబ్బందులను వివరించిన మంత్రుల బృందం,నీటి విడుదలకు సానుకూలంగా స్పందించిన డీకే . నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి 4 టీఎంసీల నీటిని విడుదల చేస్తామని హామీనిచ్చిన డీకే బెంగళూర్,కర్నాటకలోని నారా యణపూర్ డ్యాంనుంచి 5 టీఎంసీల నీటిని విడుదల చేసి ఉమ్మడి పాలమూరు జిల్లా సాగు, తాగునీటి అవసరాలు తీర్చాలని ఆ రాష్ట్ర ముఖ్య మంత్రి సిద్దారామయ్యను పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. సీయం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, గవినోళ్ల మధుసూదన్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ మంగళవారం బెంగళూర్ లో సీయం సిద్దారామయ్యను కలిసి వినతిపత్రం ఇచ్చారు.అనంతరం నీటి పారుదల శాఖ మంత్రి డీకే శివకుమార్ ను కలిసి ..నారాయణపూర్ రిజర్వా యర్ నుంచి నీటిని విడుదల చేయాలని కోరారు. ఉమ్మడి పాలమూరు జిల్లా వరప్రదాయని ప్రియ దర్శిని జూరాల ప్రాజెక్టు వేగంగా అడుగంటు తోందని, రోజు రోజుకూ నీటి నిల్వలు తగ్గిపోయి నీటిమట్టం పడిపోతోందని వారికి వివరించారు. ఉమ్మడి పాల మూరు జిల్లా రైతులు, ప్రజలకు సాగు,తాగునీరు అందించే జూరాల ప్రాజెక్టులో నీటిమట్టం నిరాశాజనకంగా ఉందని,ప్రస్తుత పరిస్థితుల్లో, ఈ ప్రాంతం తీవ్రంగా సాగు, తాగునీటి కొరతను ఎదుర్కొంటోందని, దీంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో ఫిబ్రవరి 4, 2025 నాటికి నీటి నిల్వ తీవ్రంగా తగ్గిపోయి కేవలం 1.7 టీఎంసీకి చేరిందని, పరిస్థితి ఇలాగే సాగితే నీటిమట్టం డెడ్ స్టోరేజీకి పడిపోతుందనే ఆందోళన వ్యక్తం చేశారు. నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి తక్షణమే 5 టీఎంసీల నీటిని విడుదల చేసేలా అధికారులకు ఆదేశాలుజారీ చేయాలని ముఖ్యమంత్రి సిద్దరామయ్యకు, డిప్యూటీ సీయంకు మంత్రి జూపల్లి విజ్ఞప్తి చేశారు. నీటిని విడుదల చేయడం వల్ల తాగునీటి కష్టాలు తీరుతాయని, యాసంగి పంటలకు కూడా ఢోకా ఉండదని తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డీకే శివకుమార్.. 4 టీఎంసీల నీటి విడుదల చేస్తామని భరోసానిచ్చినట్లు మంత్రుల బృందం తెలిపింది.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ- నవాబ్ పేట..

నవాబుపేట మండల కేంద్రానికి చెందిన మాందువాద యాదమ్మ స్వర్గస్తురాలైనారని తెలుసుకొన్న జేకె ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి సుధాకర్ చారి ఆ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలిపి వారి అంత్యక్రియలకు గాను జేకే ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో పుట్టి ఆంజనేయులు,నిరంజన్ మహేష్, నర్సింలు, సహదేవ్, శేఖర్, రాములు,బసప్ప, కేశవులు, శేఖర్ పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ దినోత్సవం

నవతెలంగాణ- జడ్చర్ల

నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం పై చర్చిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత. జడ్చర్ల మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత,కమిషనర్ లక్ష్మారెడ్డి అధ్యక్షతన జడ్చర్ల వైద్యులు డాక్టర్ సునీల్, డాక్టర్ మనుప్రియ, అధ్వర్యంలో గురువారం నులిపురుగుల నివారణ గురించి చర్చించారు.పిల్లల ఎదుగుదల పైన నులిపురుగుల ప్రభావం వాటి నివారణ పైన మండల టాస్క్ ఫోర్స్ మీటింగ్ నిర్వహించారు. .1-19 సంవత్సరాల మధ్య వయసు గల అన్ని ఫ్రీ స్కూల్స్ మరియు పాఠశాల వయసు గల పిల్లలలో ఆరోగ్య పోషక స్థితి,విద్యకు ప్రాధాన్యం మరియు జీవన నాణ్యత మెరుగుపరచడానికి పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల ద్వారా నిర్మూలన చేయడమే లక్ష్యంగా ఈనెల 10వ తేదీన జాతీయ నులిపురుగుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కౌన్సిలర్ విజయ్, నాయకులు కోనేటి నరసింహులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
శుక్రవారం | ఫిబ్రవరి 7, 2025 | www.navatelangana.com

ధాన్యం పక్కదారి పట్టించే మిల్లర్ల పై ఉక్కుపాదం

- మిల్లర్లతో కుమ్మక్కై అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్



నవతెలంగాణ - వనపర్తి

యాసంగి సీజన్లో వచ్చే వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.గురువారం మధ్యాహ్నం యాసంగి పంటల దిగుబడి అంచనా, కొనుగోలు, సి.యం.ఆర్ ధాన్యం పై అదనపు కలెక్టర్లు రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినందుకు అభినందనలు తెలిపారు. యాసంగీ సీజన్ లో సైతం వరి సాగు భారీగా జరుగుతుందని, ధాన్యం కొనుగోలుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటే సజావుగా పూర్తి చేయవచ్చన్నారు. ఖరీఫ్ సీజన్ లో మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు కేంద్రాలకు ఇచ్చిన టార్పలిన్ లు, తేమ యంత్రాలు, తూకం యంత్రాలను సురక్షితంగా తిరిగి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. హార్వెస్టర్లను ముందుగానే పిలిపించి ఒక సమావేశం నిర్వహించాలని, వరి కోతలు చేసేటప్పుడు 18-20 ఆర్.పి యం తో కోతలు చేయాలని, తద్వారా తాలు, చెత్త లేకుండా నాణ్యమైన గింజలు పొందవచ్చన్నారు. డీజిల్ మిగిలించుకోడానికి తక్కువ ఆర్.పి యం.తో యంత్రాలు నడిపి రైతులకు తాలు, చెత్తతో ఇబ్బంది పడే విధంగా చేస్తుంటారన్నారు. అధికారులు తరుచుగా మిల్లులను తనిఖీ చేయాలని, ఖరీఫ్ లో ఇచ్చిన ధాన్యం నిల్వలు తక్కువ ఉంటే మాత్రం మిల్లర్ల పై చర్యలు తీసుకోవాలని, అలా జరగని పక్షంలో అధికారుల పై చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యాన్ని పక్కదారి పట్టించే మిల్లర్ల పై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో యాసంగీ సీజన్ లో 1.40 లక్షల ఎకరాల్లో వరి సాగు జరుగుతుందని, దాదాపు 3.78 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రావడానికి అవకాశం ఉందన్నారు. వచ్చిన ధాన్యం మొత్తం కొనుగోలు చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సి.యం.ఆర్ ధాన్యం ఇవ్వని డిఫాల్ట్ మిల్లుల పై ఇప్పటికే చర్యలు తీసుకోవడం జరిగిందని, మిల్లర్లకు సహకరించిన సిబ్బంది పై సైతం చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. తరచుగా మిల్లులను తనిఖీ చేసి వివరాలు ఆన్లైన్ లో నమోదు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, డి.యం జగన్, పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సాగర్, అబ్బాస్‌లకు అభినందనలు

నవ తెలంగాణ - వీపనగండ్ల



సీపీఐ(ఎం) రాష్ట్ర నూతన కార్యదర్శిగా ఎన్నికైన జాన్ వెస్లీని, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యు లు టీ సాగర్, అబ్బాస్ లను వీపనగండ్ల సీపీఐ(ఎం) మండల నాయకులు మర్యాదపూర్వక కలిసి అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ మండలంలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళన పోరాటాలు నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. పార్టీ అభివృద్ధికి ఎదుగుదలకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణయ్య, మురళి రవి ప్రసాద్, మండల నాయకులు సిహెచ్ వెంకటయ్య బాలగౌడ్ వి కృష్ణయ్య, నిరంజన్, ఆశన్న, రాములు బాలస్వామి, లక్ష్మణ్ మౌలాలి వెంకటేశ్వర గౌడ్ రామకృష్ణ నవీన్ హుస్సేన్ పాల్గొన్నారు

కేంద్ర ప్రభుత్వ బీమా పాలసీలను అమలు చేయాలి

- బ్యాంకర్లను ఆదేశించి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



నవతెలంగాణ - వనపర్తి

కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పాలసీలను ప్రతి ఖాతాదారునికి అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బ్యాంకర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపులు, సమన్వయ సమావేశంలో కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాలు చాలా తక్కువ ఖర్చుతో కూడుకున్నవి కానీ ప్రయోజనాలు చాలా గొప్పగా ఉన్నాయని తెలిపారు. జీవన్ జ్యోతి భీమా కొరకు సంవత్సరానికి రూ. 430 సురక్ష యోజనకు కేవలం 20 రూపాయలు కట్టాల్సి ఉంటుందన్నారు. వినియోగదారుడు మరణిస్తే భీమా ద్వారా కుటుంబ సభ్యులు ఆర్థిక ప్రయోజన పొందుతారని తెలిపారు. ఇంతటి మహత్తరమైన భీమాల పై ప్రజలకు అవగాహన లేదని అందువల్ల వినియోగదారు లు బ్యాంకుకు వచ్చినప్పుడు లేదా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి భీమా పాలసీలు చేయించాలని సూచించారు. రైతులకు, మహిళా సంఘాల సభ్యులకు తప్పకుండా భీమా చేయించాలని ఆదేశించారు. బ్యాంకు ఖాతాలు ఉన్న వారంతా ఈ బీమా పథకాలకు అర్హులేనని, వారందరికీ ఈ బీమా పథకాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఖాతాదారుకు ఈ బీమా పథకాలను వివరించి, నమోదు చేసుకునేలా చేయాలన్నారు. స్వయం సహాయక బృందాల్లో ఉండే మహిళలకు ప్రతి ఒక్కరికి కేంద్ర బీమా పథకాలు వర్తింపచేయాలని డి ఆర్ డి ఓ కు సూచించారు.ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకానికి కేవలం సంవత్సరానికి రూ.430 కడితే రూ.2 లక్షల జీవిత భీమా వస్తుందని, అదే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకంలో సంవత్సరానికి కేవలం రూ.20 చెల్లిస్తే ప్రమాదం జరిగినప్పుడు పాక్షిక అంగవైకల్యం ఏర్పడితే రూ.లక్ష, శాశ్వత అంగ వైకల్యం ఏర్పడితే రూ.2 లక్షల భీమా వస్తుందని అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా, రైతులకు ప్రజలకు ప్రతి ఒక్కరికి ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు సబ్సిడీ పథకాల పై అవగాహన ఉండదని, బ్యాంకు కు వచ్చే వారికి వివిధ రకాలైన సబ్సిడీ రుణాల పై అవగాహన కల్పించి రుణాలు అందించాలని బ్యాంకర్లను ఆదేశించారు. పీఎం విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించి వెరిఫికేషన్ పూర్తయి, బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న 927 దరఖాస్తులను వెంటనే మంజూరు చేసి గ్రౌండింగ్ చేయాలని సూచించారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాల గురించి మాట్లాడుతూ 2018-19 లో స్వయం ఉపాధి కొరకు ఎస్సీ శాఖ ద్వారా మంజూరు అయి, ఇంకా పెండింగ్ లో ఉన్న 23 సబ్సిడీ రుణాలు గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాలు ఏంటని బ్యాంకర్లను, ఎస్సీ కార్పొరేషన్ ఈడీని ప్రశ్నించారు.యువత ఎవరైనా సేవా, పరిశ్రమిక రంగంలో రాణించేందుకు ఆసక్తి ఉంటే పీఎంఈజీపీ పథకాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నాబార్డ్ వారి పొటెన్షియల్ లింక్డ్ ప్లాన్ పుస్తకాన్ని కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, డీఆర్డీవో పీడీ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్, గిరిజన శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లిఖార్జున్, ఏఎల్డిఎం సాయి, ఇండస్ట్రీస్ జీఎం, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత మహిళలకు భరోసా కేంద్రం అండ : కలెక్టర్



సమాజంలో వేధింపులకు గురైన అమ్మాయిలు, మహిళలు న్యాయం కోసం ఎక్కడికి వెళ్ళాలి ఎవరిని సంప్రదించాలి అనే సందిగ్ధం లేకుండా భరోసా కేంద్రం అండగా ఉంటుందని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. వనపర్తి జిల్లాలో భరోసా కేంద్రం ఏర్పాటు చేసి సంవత్సరకాలం పూర్తి అయిన సందర్భంగా గురువారం పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో ఉన్న భరోసా కేంద్రంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి భరోసా కేంద్రంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలిసి తెలియని వయసులో ఉన్న అమ్మాయిలు కావచ్చు, మహిళలు కావచ్చు, సమాజంలో లైంగిక వేదింపులు లేదా బాల్య వివాహాలు, గృహ హింసకు గురి అయితే భరోసా 1098 లేదా సమీప పోలీస్ స్టేషన్, 100 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అన్యాయానికి గురైన వారి వివరాలు గోప్యంగా ఉంచుతూ సత్వర న్యాయం, ఆర్థిక, విద్యా సహకారాలు అందించేందుకు భరోసా కేంద్రం పనిచేస్తుందన్నారు. భరోసా కేంద్రంలో శిక్షణ పొందిన మహిళలు ఉంటారని, పోలీస్ శాఖ, న్యాయ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి బాధితులకు న్యాయం చేకూర్చడం జరుగుతుందన్నారు. భరోసా ఏర్పాటు చేసిన తర్వాత 43 కేసులు నమోదు చేసి బాధితులకు న్యాయం చేశామన్నారు. 2024 సంవత్సరంలో జిల్లాలో 11 బాల్య వివాహాల కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. బాల్య వివాహం చేయడం చట్ట విరుద్ధమని, ఎవరైనా బాల్య వివాహం చేసేందుకు ప్రయత్నం చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రత్యక్షంగా లేక పరోక్షంగా బాల్య వివాహంలో భాగస్వాములైన వారిని సైతం ఉపేక్షించబోమని చెప్పారు. సంవత్సర కాలంలో అమ్మాయిలు, మహిళలకు అండగా ఉండి మంచి భరోసా కల్పించినందుకు భరోసా కేంద్రం సిబ్బందిని అభినందించారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ బాధిత అమ్మాయిలకు, మహిళలకు వైద్య పరంగా, న్యాయ సేవా పరంగా, విక్టిమ్ అసిస్టెంట్ ఫండ్ నుంచి కొంత ఆర్థిక సహాయం చేస్తూ భరోసా కేంద్రం అండగా నిలుస్తుందని కొనియాడారు. సంవత్సర కాలములో మంచి ఫలితాలు సాధించినందుకు సిబ్బందిని అభినందించారు.మంచి సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం విక్టిమ్ అసిస్టెంట్ ఫండ్ నుంచి అయిదు మంది బాధితులకు 36 వేల రూపాయల ఆర్థిక సహయం చెక్కులను అందజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డీఎస్పీ వేంకటేశ్వర రావు, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, భరోసా కోఆర్డినేటర్ శిరీష, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం

- మున్సిపాలిటీ కమిషనర్ ఎస్ అశోక్ రెడ్డి

నవతెలంగాణ- పెబ్బేరు



మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని మున్సిపల్ కమిషనర్ ఎస్ అశోక్ రెడ్డి అన్నారు. గురువారం భూత్పూర్ మున్సిపాలిటీ కమిష నర్ గా పని చేస్తూ పెబ్బేర్ మున్సి పల్ కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్ అశోక్ రెడ్డి నవతెలంగాణ తో మాట్లా డారు. మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకోవడంలో ప్రజలందరూ భాగస్వాములు కావలసిన అవసరం ఉంది అన్నారు. సకాలంలో ఇంటి పన్నులు, నీటి పన్నులు చెల్లించాలి అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించేందుకు కృషి చేస్తామన్నారు. పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయి అని, వాటిని త్వరగా పూర్తి చేయిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రోడ్డు విస్తరణ బాధితులకు ఇంటి స్థలాలు,ఇతర సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అలాగే వేసవికాలం ప్రారంభమవుతున్నందున పురపాలక పరిధిలో తాగునీటి ఇబ్బందిని నివారించేందుకు చర్యలు చేపడుతామన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని, అందుకు ప్రజలు, పాలకులు, జిల్లా ఉన్నత అధికారులు, పలు రాజకీయ పార్టీలు సహకారం తీసుకుంటామన్నారు. పారిశుద్ధ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు.

కొనసాగుతున్న ఆస్పత్రి కార్మికుల సమ్మె



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి నందు విధులను నిర్వహిస్తున్న కార్మికులు గత తొమ్మిది నెలలుగా వేతనాలు రాకపోవడంతో సమ్మెకు దిగారు. గురువారం సమ్మె రెండో రోజుకు చేరింది ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ గత కొన్ని నెలల నుండి వేతనాలు రాకతో ఇబ్బందులు పడుతున్నామని కావున ప్రభుత్వం నిధులు విడుదల చేసి వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తార్, షేక్ మొయినుద్దీన్, అరుణమ్మ, చెన్నమ్మ, పార్వతమ్మ, నాగమ్మ, శైలజా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ నాయకుడి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ఎంపీపీ అక్కల మహదేవన్ గౌడ్ జన్మదిన వేడుకలను మదనాపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహదేవ్ గౌడ్ చేత కేకును కట్ చేయించి స్వీట్లు తినిపించారు.అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలిపి రాజకీయాల కతీతంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, నాయకులు వెంకట్ నారాయణ, కారెడ్డి రవీందర్ రెడ్డి ,తూము విజయ్,సాయిబాబా,శ్రీధర్ రెడ్డి, శ్రావణ్,శ్రీనివాసులు, వడ్డే బాలస్వామి ,యువకులు పాల్గొన్నారు.

పాడి పశువుల గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరం విజయవంతం

నవ తెలంగాణ- పాన్‌గల్



మండల పరిధిలోని షాగాపూర్ గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి పశు సం వర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి పశువుల గర్భకోశ వ్యాధి నివారణ శిబిరంలో నిర్వహించారు. పాడి పశువులకు, ఆవులకు గేదెలకు గర్భ నిర్ధారణ పరీక్షలు చేసి టీకాలు మండల పశు వైద్య అధికారి డాక్టర్ సురేష్, వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుబ్బయ్య యాదవ్ గోపాలమిత్ర శ్రీనివాసులు రామస్వామి వెంకటేష్ రైతులు పాల్గొన్నారు

కేంద్ర బడ్జెట్లో మైనార్టీ సంక్షేమానికి మొండి చెయ్యి

- ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.డి.జబ్బార్

నవతెలంగాణ- వనపర్తి



కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి ముందు చేయి చూపిందని ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం డి జబ్బార్ అన్నారు. గురువారం జిల్లా అవాజ్ కార్యాలయములో జరిగిన అలహాజ్ గయసుద్దిన్ జిల్లా ఉపాధ్యక్షులు అధ్యక్షతన అవాజ్ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యండి జబ్బార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి బడ్జెట్లో మొండిచెయ్యి చూపించిందని, 50 లక్షల కోట్ల బడ్జెట్లో మైనార్టీలకి కేవలం 3350 కోట్లు కేటాయించడం చాలా అన్యాయం అన్నారు. అందులో కూడా గతంలో కేటాయించిన వాటికంటే పెద్ద ఎత్తున కోతలు విధించారన్నారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లో 700 కోట్ల రూపాయల కోత విధించింది. ఒకవైపు వక్ఫ్ భూములను డిజిటలైజ్ చేస్తామని చెప్తూనే, రెండోవైపు వక్ఫ్ బడ్జెట్ లో కోతలు విధించిందన్నారు. మైనార్టీ విద్య బడ్జెట్లో 900 కోట్ల రూపాయల కోత విధించిందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ కోతలు విధించి మైనార్టీ నిరుద్యోగ యువత ఆశలపై నీళ్ల చల్లిందన్నారు. రాష్ట్రాల్లోని మైనార్టీ డెవలప్మెంట్ కార్పొరేషన్లకు నిధులు సమకూర్చి, మైనారిటీ యువతకి, చిన్న వృత్తులు చేసుకునే వారికి ఆర్థిక సహాయం అందజేయాల్సిన నేషనల్ మైనారిటీ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు నిధుల కేటాయింపులే లేవన్నారు. కేంద్ర ప్రభుత్వ స్కీములకు సంబంధించిన బడ్జెట్లో 900 కోట్ల రూపాయల కోత విధించిందన్నారు. అలాగే సామాజిక సేవలకు సంబంధించిన బడ్జెట్లో 1200 కోట్ల రూపాయల కోత విధించిందన్నారు. వివిధ డిపార్మెంట్లకు సంబంధించిన స్కీములను ఒకే గొడుగు కింద అమలు చేసే అంబరిల్లా స్కీమ్స్ సంబంధించిన బడ్జెట్లో కూడా 1200 కోట్ల రూపాయల కోత విధించిం దన్నారు. మైనార్టీ సంక్షేమ బడ్జెట్ చూసినప్పుడు కోతలు, తగ్గింపులే కనిపిస్తున్నాయన్నారు. మైనార్టీ సంక్షేమం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష పాటిస్తున్నదన్నారు. బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం వివక్షను ఆవాజ్ వనపర్తి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. బడ్జెట్ కేటాయింపుల్లో వివక్షను నిరసిస్తూ ఆందోళనలకు పిలుపు నిచ్చిందన్నారు. ఈనెల ఫిబ్రవరి 10వ తారీఖున హైదరాబాద్ లో ఇందిరా పార్క్ లో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యములో జరిగే కేంద్ర బడ్జెట్ లో అన్ని వెనకబడిన జాతులకు న్యాయం చెయ్యలేదని జరిగే ఆ కార్యక్రమానికి జిల్లా నుండి అవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యములో జిల్లా నుండి మైనార్టీ ముస్లిం సోదరులు ఇందిరా పార్క్ కు తరలి రావాలని అవాజ్ జిల్లా కార్యదర్శి యండి పెద్ద ఖాజా తదితరులు కోరారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిని కలిసిన ఉషన్న

నవతెలంగాణ- పెబ్బేరు



ఇటీవల సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర నూతన కార్యదర్శిగా ఎన్నికైన జాన్ వెస్లీని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయంలో గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అను బంధం జిల్లా అధ్యక్షులు పి ఉషన్న తెలిపారు.మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన తెలిపారు.

నులి పురుగుల నివారణ పై అవగాహన



నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో గురువారం మండల పరిషత్ కార్యాలయం నందు 10 వ తేదీన ఫిబ్రవరి , 17వ తేదీన ఫిబ్రవరి జరగబోయే నులిపురుగుల నిర్మూలన దినోత్సవ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ నందకిషోర్ గారి ఆధ్వర్యంలో పరిదిలోని స్కూల్ టీచర్లకు, ప్రైవేట్ స్కూల్ టీచర్లు అల్ బెండ్ జోల్ మాత్రల గురించి అవగాహన కల్పించారు. ఒక సంవత్సరం దాటి రెండు సంవత్సరాల లోపు చిన్నారులకు సగం మాత్ర(200 ఎంజి) రెండు సంవత్సరాలు పైబడిన వారికి 1మాత్ర (400 ఎం.జి)ఇవ్వాలి 1-19సంవత్సరాల లోపు విద్యార్థిని విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీ రామ్ రెడ్డి, ఎంబిఓ బాలరాజు, హెల్త్ ఆఫీసర్ సురేష్ కుమార్, విద్యాసాగర్ హెల్త్ సూపర్వైజర్ సురేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలన

నవతెలంగాణ -ఆత్మకూరు



ఆత్మకూరు మండల పరిధిలోని రేచింతల గ్రామంలో గురువారం నూతన ప్రభుత్వ పాఠశాల నిర్మాణం నిమిత్తం మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి సూచన మేరకు గ్రామంలోని జములమ్మ గుడి దగ్గర గల ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 39 లో 2 ఎకరాల 20 గుంటల స్థలాన్ని వనపర్తి జిల్లా కలెక్టర్ పాఠశాలకు కేటాయించారు. ఇట్టి స్థలాన్ని గురువారం గ్రామస్తులు రెవెన్యూ సిబ్బందికి చూయించడం జరిగింది. చదువు కొనాలి, నేటి బాలలే రేపటి విద్యార్థులుగా భావించి, చదువు కొనాలి కానీ చదువు కొనుక్కోకూడదు అనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలను నిర్వహించ తలపెట్టిన గ్రామస్తులు అందరూ వచ్చి పాఠశాల స్థలాన్ని చూయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు ,పాల్గొన్నారు.

కార్మిక కర్షక వ్యతిరేక బడ్జెట్ 'కేంద్ర బడ్జెట్ '





నవ తెలంగాణ- వీపనగండ్ల

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక కర్షక రైతాంగ వ్యతిరేక బడ్జెట్ అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం కృష్ణయ్య అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం కృష్ణయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉండే కార్మికులు రైతులు ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను బడ్జెట్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. కార్పొరేట్ సంస్థలకు మేలు చేకూరే విధంగా బడ్జెట్ రూపకల్పన చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం పునర్ పరిశీలన చేసి బడ్జెట్ ను సవరించాలని డిమాండ్ చేశారు లేకుంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు మురళి రవిప్రసాద్, మండల నాయకులు సిహెచ్ వెంకటయ్య, ఆశన్న నక్క ఈశ్వర్ ,నిరంజన్, బాల గౌడ్ ,వి కృష్ణయ్య రామకృష్ణ నవీన్ వెంకటేశ్వర్ గౌడ్ హుస్సేన్ పాల్గొన్నారు.

పాన్‌గల్ : కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేద ప్రజల కోట పెంచాలని లిటిల్ స్టార్ హై స్కూల్ కరస్పాండెంట్ కాకం ఆంజనేయులు పాఠశాల ప్రిన్సిపల్ శేఖర్ యాదవ్ అన్నారు.మండల పరిధిలోని తెల్ల రాళ్లపల్లి గ్రామంలోని లిటిల్ స్టార్ హైస్కూల్ పాఠశాలలో కేంద్ర బడ్జెట్ అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు

భవిష్యత్తు నిర్మాణం కోసం కష్టపడి చదవాలి

నవతెలంగాణ పెబ్బేరు



ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరు అధ్యాపకులు జిల్లా ఉన్నత పాఠశాల శాఖాపూర్ గ్రామం వెళ్లడం జరిగింది. ఆ పాఠశాలలో ఈ సంవత్సరం చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు పై చదువులు చదువుకోవడానికి, ఇంటర్మీడియట్ లో అడ్మిషన్స్ వచ్చే అకాడమీ ఇయర్ జూన్ లో పొందడానికి మా ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరులో చేరవలసిందిగా , శాఖాపూర్ పాఠశాల విద్యార్థులకు మోటివేషన్ క్లాసు, కళాశాల అధ్యాపకులు సి కృష్ణయ్య , నవీన్ కుమార్ ఇవ్వడం జరిగింది. మన మండలంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, మనలాంటి పేద వర్గాల విద్యార్థులు అభ్యసించడానికి ఏర్పాటు చేయడం జరిగిందని. ఆ కళాశాల సద్వినియోగం చేసుకోవాలని ,ఆ కళాశాలలో పనిచేసే మేమందరం మీ ఉన్నతికై , మీ భవిష్యత్ అందరి చదువుల అభివృద్ధికై , మేమందరం నిరంతరం పాటు పడతామని, క్రమశిక్షణ అంకితభావంతో కూడిన చదువును మీకు అందజేస్తామని తెలిపారు. విద్యార్థులు ముఖ్యంగా బద్ధకం, వాయిదా వేయడం, తప్పించుకునే తత్వం, విద్యార్థులు విడనాడాలని తెలియజేశారు. విద్యార్థులు ఎప్పుడు కూడా నిరంతరం భవిష్యత్తు నిర్మాణం కోసం కష్టపడి చదవాలని, గొప్ప గొప్ప దేశభక్తి నాయకులను ప్రేరణగా తీసుకోవాలని, మాజీ రాష్ట్రపతి, సైంటిస్ట్ కీర్తిశేషులు అబ్దుల్ కలాం గారి ఆచరించిన ఆదర్శాలను ఆదర్శంగా విద్యార్థులు తీసుకోవాలని అక్కడే విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారుచేశారు. మా కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సి ఈ సి, హెచ్ ఈ సి తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం గ్రూపులు ఉన్నాయని తెలిపారు. ప్రతి సంవత్సరం మా కళాశాల నుండి ప్రతిభ పాటవాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు మంచి మార్కులతో రాణిస్తున్నారని, మ కళాశాల గుర్తుకు తీసుకొస్తున్నారని తెలియజేశారు. ఆ శాఖాపూర్ పాఠశాల ఉపాధ్యాయులను, మీ విద్యార్థులను, మా కళాశాలలో చేర్పించడానికి ప్రోత్సహించి ప్రభుత్వ కళాశాలలకు సహాయ సహకారాలు తోడ్పాటు అందించవలసిందిగా ఆ పాఠశాల ఉపాధ్యాయులను పూల బొకే అందజేస్తూ అభ్యర్థించడం జరిగింది. జిల్లా ఉన్నత పాఠశాల శాఖాపురం గజిటెడ్ హెచ్ఎం గారు మల్లికార్జునుడు మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలలు ,ప్రభుత్వ పాఠశాలలు మనమందరం ప్రభుత్వ సెక్టార్ లో పనిచేస్తున్నాం, కళాశాల అభివృద్ధికై ఖచ్చితంగా మేమంతా ఉపాధ్యాయులు అందరూ కూడా మీకు తోడ్పాటును అందిస్తామని, మా పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులు మీ కళాశాలలో కచ్చితంగా చేరుతారని, ప్రతి సంవత్సరం మా పాఠశాల విద్యార్థులు వచ్చి చేరుతున్నారని, మీరు మేము ప్రభుత్వ సెక్టార్ లో పనిచేస్తున్నాం, పేద బడుగు బలహీన వెనుకబడిన వర్గాల విద్యార్థుల అభివృద్ధి మన అందరి ప్రధాన ధ్యేయం అని తెలియజేశారు. విద్యార్థుల చదువుల ఉన్నతికే మనమందరం కలిసి కట్టుగా పనిచేసే సహకరించుకుందాం అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేర్ పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు కృష్ణయ్య , ఇంగ్లీష్ అధ్యాపకుడు నవీన్ కుమార్, ఆ పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
శుక్రవారం ఫిబ్రవరి 07, 2025 www.navatelangana.com

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలి

• నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్, నారాయణపేట, ములుగు, కొమరం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్లు డీఆర్డీఓలతో తెలంగాణ సమ్మిళిత జీవనోపాధి (టీజీఐఎల్‌పీ) అంశంపై తెలంగాణ సెర్ప్ సీఈవో దివ్య వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగర్‌కర్నూలు జిల్లా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి డీఆర్డీఓ, కలెక్టర్ బాదావత్ సంతోష్, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు జిల్లాలు ఎనిమిది మండలాల్లో అత్యంత నిరుపేద కుటుంబాలను గుర్తించి వారిని అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని కోరారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 6వేల కుటుంబాలను గుర్తించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచనున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో అమ్రాబాద్, పదర మండలాలను (టీజీఐఎల్‌పీ) కార్యక్రమంలో గుర్తించినట్లు, నల్లమల్ల అటవీ ప్రాంతంలో నివసించే ఆదివాసి, చెంచుల సుస్థిర జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అత్యంత నిరుపేదలైన వెనుకబడిన కుటుంబాలకు తప్పనిసరిగా ఆధార్ కార్డు, రేషన్ కార్డు, విద్య, ఆరోగ్యం, వైద్యం, బ్యాంకింగ్, సదుపాయాలను కల్పించేటట్లు చూడాలన్నారు. ప్రతి మండలానికి ఒక కో-ఆర్డినేటర్‌ను నియమించనున్నట్లు వారి ద్వారా అత్యంత నిరుపేదలైన కుటుంబాలను గుర్తించి వారి జీవన విధానం మెరుగుపరచడానికి కావలసిన సంక్షేమ పథకాలు అందించనున్నట్లు, మౌలిక సదుపాయాలైన మంచినీరు, సోలార్ విద్యుత్తు, రహదారి, అంగన్వాడీ, పాఠశాలలు లాంటి సదుపాయాలు కల్పించామని, స్థిర వ్యాపారం చేసుకోవడానికి కావలసిన ఆర్థిక సహకారం బ్యాంకు నుంచి అందించనున్నట్లు, అటవీ ఉత్పత్తులైన తేనె, ఔషధ గుణాలు కలిగి మొక్కలు, తూనికాకు సేకరణ ద్వారా, శాశ్వత అభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు. ఒంటరి మహిళలు దివ్యాంగులు భూమి లేని నిరుపేదలు ఇల్లు లేని నిరుపేదలు వెనుకబడిన తరగతుల, షెడ్యూల్ క్యాస్ట్, షెడ్యూల్ ట్రైబ్స్ కేటగిరీలకు చెందిన వారిని గుర్తించాలని, అభివృద్ధి ఫలాలు అందించేటట్లు, మహిళా సంఘాల ద్వారా సుస్థిరమైన ఆదాయం వనరులు చేకూర్చే విధంగా జీవనోపాధికి ఉపయోగపడే పనులను వారికి సూచించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలో అడవులలో నివసించే అ త్యంత నిరుపేదలైన చెంచుల అభివృద్ధికి తోడ్పడాలని వారికి కావాల్సిన రహదారులు, మిషన్ భగీరథ తాగునీరు, అంబులెన్స్ లాంటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్డీఓ పీడీ చిన్న ఓబులేసు, డీఆర్డీఓ జిల్లా కో-ఆర్డినేటర్ అంజయ్య, డీఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి, డీడబ్ల్యూఓ రాజేశ్వరి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో వైద్య శిబిరం



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం, ఎల్లూరు గ్రామంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. డా.వినోద్ కుమార్ పర్యవేక్షణలో ఆర్‌బీకే స్కీం కింద ఈ పరీక్షలు చేయించినట్లు ప్రధానోపాధ్యాయులు రాజవర్ధన్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తూ నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తుంది. హిమోగ్లోబిన్ తక్కువగా వున్న విద్యార్థులకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని డా.వినోద్ కుమార్ సూచనలు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘువర్ధన్ రెడ్డి, మునిశ్వర్, డా.గుడెలి శ్రీను, రంగినేని శ్రీధర్, రాము, కృష్ణ కుమారి, చక్రధర్ రెడ్డి, సీఆర్పి వెంకట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలంలోని మండల విద్యాధికారి చంద్రశేఖర్ గురువారం ఉప్పరపల్లి, మర్రిపల్లి, తిరుమలాపూర్ పలు గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలను ఆయన సందర్శించి విద్యార్థుల అక్షర సామర్థ్యాలను పరీక్షించి పాఠశాలలోని పలు రికార్డులు పరిశీలించి బడి పిల్లలను విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేర్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని వారు కోరారు.

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

• షీ టీం జిల్లా ఇన్‌ఛార్జీ విజయలక్ష్మీ



నవతెలంగాణ-తాడూర్

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీం జిల్లా ఇన్‌ఛార్జీ విజయలక్ష్మీ సూచించారు. మండల పరిధిలోని ఐతోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీం, సఖీ, పోక్సో చట్టం గురించి అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో జాతరలలో ఉన్నపుడు ఆటోలో ప్రయాణం చేసేటప్పుడు బస్ ప్రయాణంలో ఉన్నపుడు మహిళలు, బాలికలు వేధింపులకు గురవుతున్నారు. ఆన్‌లైన్‌లో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. తెలియని వ్యక్తులు డైరెక్ట్‌గా వీడియో కాల్ చేసి మోసాలకు పాల్పడుతున్నారని, ఇన్‌స్టా పరిచయాల ద్వారా చాలామంది యువతి యువకులు తమ సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. జిల్లాలో చాలాచోట్ల మహిళలు, విద్యార్థిలను ఎవరు వేధింపులకు గురిచేసిన వారి ఆట కట్టించి ఫిర్యాదులు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రత్యేకంగా ప్రధాన కూడలిలో చౌరస్తాలలో మండల జిల్లా కేంద్రాలలో షీ టీం పనిచేస్తుందని బాధితులు 100 లేదా 8712657676 నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలపాలన్నారు. అదేవిధంగా భరోసా కేంద్రం కో-ఆర్డినేటర్ శ్రీలత భరోసా యొక్క సేవలు, గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి వివరించారు. వేధింపులకు పాల్పడిన వారి వివరాలను తప్పకుండ పోలీసులకు తెలపాలని కోరారు. సఖీ సెంటర్ అడ్మిన్ సునీత సఖీ అందించే సేవలు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, షీ టీం మెంబర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఏసీఎస్‌లో డీసీసీబీ మేనేజర్ విచారణ

నవతెలంగాణ-తిమ్మాజీపేట

తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఉన్న గోరిట సీఏసీఎస్‌లో డీసీసీబీ మేనేజర్ రాజలక్ష్మి గురువారం విచారణ చేపట్టారు. త్రైమాసిక తనిఖీలో భాగంగా విండోను సందర్శించిన ఆమె తెలిపారు. అయితే లాంగ్ టర్మ్ లోన్లు తీసుకున్న రైతులతో ఆమె వివరాలు తీసుకున్నారు. గతంలో తీసుకున్న రుణాలను చెల్లించిన రైతుల తేదీ డీసీసీబీలో జమ చేసిన తేదీలో తేడాలు ఉన్నట్లు ఆమె గుర్తించారు. స్థానిక సొసైటీపై నిధుల దుర్వినియోగం ఆరోపణ నేపథ్యంలో అధికారులు విచారణ నిర్వహిస్తున్నారు. తేదీలలో తేడాలు ఉన్నాయని ఉన్నతాధికారుల విచారణ అనంతరం వివరాలు తెలుస్తాయని ఆమె తెలిపారు.

మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలో గురువారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా పర్యటించారు. కోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను, వ్యాక్సినేషన్ రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం ఆస్పత్రికి వచ్చిన రోగులను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కోడేరులోని అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతమైన భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. అనంతరం విద్యార్థులను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతివిద్యార్థి మంచిగా చదువుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఎత్తం గ్రామంలో ప్రాథమిక పాఠశాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలను తనిఖీ చేశారు. నర్సరీలను తనిఖీ చేసి వర్షాకాలంలోపు మొక్కలను పెంచాలని ఎంపీడీవో శ్రావణ్ కుమార్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీటీసీ శ్రావణ్ కుమార్, ఐసీడీఎస్ వెంకటరమణమ్మ, ఆర్ఐ జములయ్య, సురేందర్, ఎస్సై గోకారి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

బాధితులకు కొత్తగా ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

చారకొండ మండల కేంద్రంలో జాతీయ రహదారి 167 రోడ్డుకు అడ్డంగా ఉన్న ఇండ్లను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అక్రమంగా 29 ఇండ్లను జేసీబీలతో నేలమట్టం చేయడంతో పేదలంతా దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, బాధితులకు వెంటనే నూతన ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. గురువారం చారకొండ మండల కేంద్రంలో బైపాస్ బాధితులను అడిగి వారి సమస్యలు తెలుసుకున్నారు. మండల కేంద్రంలో బాధితులతో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి బైపాస్ బాధితులకు ఎలాంటి ప్రత్యామ్నాయం చూపియకుండా హఠాత్తుగా వచ్చి అధికారులు, పోలీసు భారీగా మోహరించి వారి ఇండ్లను నేలమట్టం చేశా రన్నారు. కనీసం తమ ఇంట్లో ఉన్న సామాన్లను తీసుకోవడానికి సమయం ఇవ్వండని అడిగినా ఇవ్వకుండా దౌర్జన్యంగా, నిర్దాక్షిణంగా కూల్చివేశారని ఆరో పించారు. గతంలో ఇచ్చిన నష్టపరిహారం బాధితులకు ఏమాత్రం సరిపోదని వారికి ఇచ్చిన పరిహారం కనీసం 100 గజాల జాగా కూడా రాని దుర్మార్గమైన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం బాధితులకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని నిర్వాసితులకు రూ.50లక్షలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. బాధితుల పక్షాన శుక్రవారం కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయం ఎదుట బైపాస్ బాధితులతో పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పేదలకు న్యాయం జరగకపోతే ఈనెల 10న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడిస్తామన్నారు. అనంతరం తహసీల్దార్ సునీతకు బాధితుల పక్షాన వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు ఏపీ మల్లయ్య, ఏరియా కార్యదర్శి బి.బాలస్వామి, సీపీఐ(ఎం) నేత మధు, బాధితులు కిరణ్, అనిల్ సండూరి నరేష్, గ్యార రాజు, అలివేలు శిరీష, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ట్యూషన్ సెంటర్లు ప్రారంభం

నవతెలంగాణ-అచ్చంపేట



విశ్వ మానవ సంక్షేమ సంఘం, నల్లమల్ల బాలోత్సవం వారి ఆధ్వర్యంలో ఉప్పునుంతల మండలం పెనిమిళ్ళ, తిప్పాపూర్, కొరిటి కల్, రాయిచెడ్ గ్రామాల లో ఉచిత ట్యూషన్ సెంటర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు మస్తాన్ రావు పెసల మాట్లాడుతూ ఈ సంస్థ 1987లో స్థాపించబడిందని, దీని ప్రధాన ఉద్దేశం పెరుగుతున్న జనాభా, సమాజంలో పెరుగుతున్న హింస, స్త్రీలపై అత్యాచారాలు, కుల మత ఘర్షణలు, పేద వారిలో పొదుపు యొక్క అవశ్యకతను చెప్పటం, పర్యావరణ పరిరక్షణ, చేతబడులు, బాణామతి, మూఢ నమ్మకాలు మీద ప్రజలలో చైతన్యం తీసుకురావడం, ఉచిత ట్యూషన్ సెంటర్లు పెట్టి పిల్లలలో నైతి క విలువలు, మానవత్వం, క్రమ శిక్షణ, సమయ పాలన, భారతీయ సంస్కృతి, నాగరికత చెప్పడం జరుగుతుందన్నారు. పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దలనీ ప్రయత్నిస్తూ ఉన్నామని చెప్పారు. అలాగే చేనేత, చేతివృత్తుల మీద, స్వదే శీ వస్తు జాగరణ, స్వచ్ భారత్, ట్రాఫిక్ సమస్యల లాంటి వాటి మీద రాలీలు చేస్తా మని తెలిపారు. ప్రారంభోత్సవ సందర్భంగా పిల్లలతో మాట్లాడుతూ అబద్దాలు చెప్పకూడదని, మోసాలు చేయకూడదని, పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపా డుకోవాలని, చెడు స్నేహాలు మానాలని, మొబైల్ ఫోన్లు వీలున్నంత తక్కువగా వాడాలని, పెద్దలను గౌరవించాలని చెప్పారు.పిల్లలందరూ కొట్లడుకోకుండ స్నేహ పూరిత వాతావరణంలో బాగా చదువు కావాలని సూచించారు. పెద్దలను, తల్లిదం డ్రులను గౌరవించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో విశ్వ మానవ సంక్షేమ సంఘం కోశాధికారి ఇబ్రహీం, ఎడిటర్, ఎంప్లాయిస్ వాయిస్, తెలంగాణ కె.వేంకటేశ్వర రావు, రామావత్ లక్ష్మణ్, కన్వీనర్, జిల్లా బాలోత్సవం పాల్గొన్నారు.

సంఘాలలో పొదుపులు పంచుకోవద్దు

• జిల్లా ఫైనాన్స్ డీపీఎం వెంకటేశం

నవతెలంగాణ-ఊరుకొండ



మండలంలోని మహిళా సంఘాల సభ్యులు పొదుపు డబ్బులు పంచుకోవద్దు.. మహిళా సంఘాల ద్వారా ఉపాధిని పెంచుకోవాలని జిల్లా ఫైనాన్స్ డీపీఎం వెంకటేశం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సిబ్బంది, ఊరుకొండ గ్రామ సంఘం లీడర్లతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ సమావేశంలో సభ్యులు చెల్లించిన పొదుపులు, అప్పులు సంబంధించి చర్చించు కోవాలని, సంఘ సభ్యులకు పొదుపులు పంచుకోవడమనేది సంఘంలో జరగకూడదనీ,వారి యొక్క జీవనోపాధికి సంబంధించి ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను చర్చించి ఆ యొక్క అభివృద్ధి కార్యక్రమాలకు అప్పుగా తీసుకొని తిరిగి నెలవారిగా చెల్లించాలి తప్ప, పంచుకోకూడదని వివరించారు. ఊరుకొండ గ్రామ సంఘానికి సంబంధించి సభ్యురాల జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఎంసీపీ తయారుచేసి వాళ్లకి అంతర్గత రుణాలు తీసుకొని నెలవారీగా తక్కువ వడ్డీతో చెల్లించాలన్నారు. అదేవిధంగా గతంలో తీసుకున్న గ్రామ సంఘ సొంత అప్పులను, బ్యాంకు అప్పులు, స్త్రీనిధి అప్పులు క్రమం తప్పకుండా చెల్లించాలని, దానివల్ల గ్రేడింగ్ పెరుగుతుంది. శ్రీనిధిలో 20 లక్షల నుంచి 70 లక్షల వరకు ఆ గ్రామ సంఘానికి అప్పుగా ఇచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. మహిళా సంఘాలు చక్కటి క్రమశిక్షణ కలిగి ఉండాలని. మండలంలో ఇప్పపహాడ్, ఊరుకొండ గ్రామంలో స్త్రీనిధి ఎక్కువగా మొండి బకాయిలు ఉన్నవి కాబట్టి గమనించి రెండు గ్రామాలకు సంబంధించి స్త్రీనిధి రికవరీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీఎం సంతోష్, సీసీలు సునీల్, ప్రభాకర్, ఊరుకొండ గ్రామ సంఘం లీడర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'నవోదయ ప్రవేశ పరీక్ష సజావుగా నిర్వహించాలి'

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని వట్టెం జవహర్ నవోదయ విద్యాలయలో 9, 11వ తరగతుల్లో ప్రవేశానికి గాను శనివారం నిర్వహించబోయే ఎంపిక పరీక్ష సెంటర్ సూపరింటెండెంట్‌లు, కేంద్ర పరిశీలకుల శిక్షణ గురువారం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రవేశపరీక్ష ఇన్‌చార్జి వి.భాస్కరాచారి మాట్లాడుతూ 9, 11వ తరగతుల్లో ఖాళీ సీట్ల కొరకు సీబీఎస్ఈ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా నుంచి హాజరయ్యే విద్యార్థులకు నిర్వహించే ఈ పరీక్షను నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట, వట్టెం నవోదయ పాఠశాలలలో మొత్తం 20సెంటర్లలో నిర్వహిస్తున్నామని పరీక్ష నిర్వహణ జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ రమేష్ మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మక నవోదయ ప్రవేశ పరీక్షను జాగ్రత్తగా, పకడ్బందీగా నిర్వహించాలని, ఏ మాత్రం నిర్లక్ష్యం, అలసత్వాన్ని సహించబోమన్నారు. ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 5016 మంది విద్యార్థులు హాజరయ్యే ఈ పరీక్ష నిర్వహణలో భాగమయ్యే అధికారులంతా అత్యంత జాగ్రత్త వహిస్తూ అప్రమత్తంగా ఉండి, పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. పవర్ పాయింట్ సమర్పణ ద్వారా పరీక్ష నిర్వహణ దశలను, జాగ్రత్తలను క్లుప్తంగా వివరించారు. ఇది వరకే దరఖాస్తు చేసుకున్నవారు ఆన్‌లైన్‌లో హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్షలను ప్రతిఏటా ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా నిర్వహిస్తున్న జిల్లా యంత్రాంగాన్ని, విద్యా శాఖను అభినందించారు. జిల్లా పరీక్షల అదనపు కమిషనర్ రాజశేఖర్ రావు మాట్లాడుతూ పరీక్ష నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వకూడదన్నారు. అనంతరం వివిధ కేంద్రాలనాస్ కాన్ఫిడేన్సియల్ మెటీరియల్‌ను అందించారు.



దళితుల భూములు బలవంతంగా లాక్కోవడం సిగ్గుచేటు

• మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్

నవతెలంగాణ-తాడూర్



దళితుల భూములు బలవంతంగా లాక్కోవడం సిగ్గుచేటని, దళితులకు భూమే ఆత్మగౌరవం ఆ ఆత్మ గౌరవం పైన దెబ్బకొడుతున్నారని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ అన్నారు. ఇటీవలే ఆ అక్రమ భూ సర్వేను అడ్డుకోవడానికి మనస్థాపం చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన కురుమూర్తి, శేఖర్‌లకు గురువారం పరామర్శించి అనంతరం ఆయా భూములను జాతీయ మాలమహానాడు బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసర్వే కోసం పోలీసు బందోబస్తు మధ్య మూడు సార్లు సర్వే చేపట్టి ఆ సర్వే అగ్రవర్ణాల భూముల మీదుగా పోతున్నాయని భావించి తిరిగి నాలుగో సర్వే నిర్వహించి దళితుల భూములు కోల్పోయేలా రోడ్ మ్యాప్ తాయరు చేసి దళితుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్ళు దళితుల భూముల జోలికొస్తే తగిన గుణపాఠం చెప్పి గద్దె దించేవరకు పోరాటం చేసి కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో క్రియాశీలక పాత్ర దళితులు పోషించారన్నారు. కానీ అదేబాటలో ప్రభుత్వం అడుగులు వేయడం దారుణమన్నారు. తక్షణమే ఆ భూసర్వేను నిలిపి వేసి మొదటి మూడుసార్లు చేసిన సర్వే ప్రకారమే భూ సేకరణ చేయాలని కోరారు. దళితుల భూముల జోలికొస్తే చూస్తూ ఊరుకోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి నరేష్, రాష్ట్ర కోశాధికారి బ్యాగరి వెంకటస్వామి, రాష్ట్ర కార్యదర్శి చింత సత్తి, నాయకులు సంకి కురమయ్య, నిరంజన్, కాశన్న, మైబు, నాగయ్య, చెన్నకేశవులు పాల్గొన్నారు.

'మండే మాదిగల గుండె చప్పుడు మంద కృష్ణ పోరాటం'

నవతెలంగాణ-ఊరుకొండ

మాదిగల అభ్యున్నతి కోసం గత 30ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ పోరాటంలో మాదిగ జాతి ముద్దుబిడ్డలు ఏకం కావాలని.. మంద కృష్ణ కోరిక.. మాదిగల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ పోరాటం మాదిగల మండే గుండె చప్పుడని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ డప్పు స్వామి అన్నారు. గురువారం మండల పరిధిలోని గుడిగానిపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు రథయాత్రకు జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు, గుడిగానిపల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ ప్రజలారా.. మన డప్పు, మన పాట ఇప్పటివరకు ఎన్నో ఉద్యమాలకు ప్రాణం పోశాయని గుర్తు చేశారు. డప్పు దరువు ప్రతి ఉద్యమానికి నడక నేర్పాయని, మాదిగల ఆటపాటలే ఉద్యమాలకు అంతిమ విజయాన్ని అందించాయని, అందుకు తెలంగాణ రాష్ట్ర ఉద్యమమే సజీవ సాక్ష్యమన్నారు. అనంతరం టైగర్ జంగయ్య మాదిగ మాట్లాడుతూ ఇప్పుడు మనజాతి విముక్తి కోసం మనం పాడే పాటలతో జాతిలో చైతన్యాన్ని పెంచి మనం కొట్టే డబ్బులతో ప్రతి గుండెను తట్టి లేపి మన జాతి సంస్కృతిక వారసత్వ పోరాటం ద్వారా జాతిని గెలిపించే దిశగా నడిపించాలన్నారు. కార్యక్రమంలో వీరస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ మిడ్జిల్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ, బొల్లె జగన్, మాదిగ, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి తాడెం చిన్న మాదిగ, మూర్తిగార రవి మాదిగ, సుభాష్ మాదిగ, శేఖర్ మాదిగ, మల్లేష్ మాదిగ, మండల ఇన్చార్జి టి.రాజు మాదిగ, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, మహిళలుపాల్గొన్నారు.

'రజకులకు మాడ్రన్ దోబి గాట్లను నిర్మించాలి'

నవతెలంగాణ-తాడూరు

రజకులకు మాడ్రన్ దోబి గాట్లను నిర్మించాలని తెలంగాణ రజకు వృత్తి దారుల సమాఖ్య జిల్లా కన్వీనర్ కొత్త శేఖర్ డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ రజకు వృత్తి దారుల సమాఖ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లలో నిర్మాణ పరంగా క్షేత్ర స్థాయి నుంచి బలోపేతం చేసి రజక సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతర పోరాటాలు రూపొందించుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారుల కలిసి పరిష్కారం అయ్యేవిధంగా చూడాలన్నారు. ప్రధాన డిమాండ్ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని 50 ఏళ్లు నిండిన ప్రతి రజక వృత్తిదారుడికి రూ.4వేల పింఛను ఇవ్వాలన్నారు. రజకులకు సాంఘిక భద్రత చట్టం తీసుకురావాలని, జనాభా ప్రతిపాదికన నిధులు కేటాయించి విద్యాపరంగా ఉపాధి పరంగా రిజర్వేషన్లు సీట్లు పెంచాలన్నారు. జనాభా ప్రతి పాదికన బడ్జెట్ కేటాయింపులు జరగాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత విద్యు త్తు 250 యూనిట్ల నుంచి 500 యూనిట్లకు పెంచాలన్నారు. ఆన్‌లైన్ చేసుకున్న రజక సొసైటీలకు బడ్జెట్‌ను కేటాయించాలన్నారు. గ్రామీణ, మండల, జిల్లా, మున్సిపాలిటీ స్థాయిలో దోబిగాట్లు లేని చోట దోబిగాట్లు కేటాయించి స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గంగాన రజక వృత్తిదారు ల సమైక్య జిల్లా నాయకులు, కొత్రా బాలయ్య, కోత్రా నరేష్, కొత్ర భాస్కర్, కొత్ర తారక్, కొత్ర రాజు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, జిల్లా నాయకులు చిన్నపాక శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశముల శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా భరోసా కేంద్రాలు : ఎస్పీ



నవతెలంగాణ-తాడూర్

మహిళలకు మరింత భరోసా కల్పించడానికి భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని భరోసా కేంద్రంలో భరోసా కేంద్రం ప్రారంభించి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి భరోసా కేంద్ర సిబ్బందికి పోలీసు సిబ్బందికి, ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, ఏడీడీఎల్ ఎస్పీ సిహెచ్.రామేశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ మహిళలకు భరోసా సెంటర్ ద్వారా స్టేట్‌మెంట్ రికార్డ్స్, కౌన్సిలింగ్ నిర్వహిస్తామని భరోసా సెంటర్ సిబ్బంది మంచిగా పని చేస్తున్నారని కొనియాడారు. అలాగే ఆపరేషన్ స్మైల్ ఆపరేషన్ ముస్కాన్ ద్వారా మైనర్ బాల బాలికలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే వారి మీద కేసులు నమోదు చేసి చిన్న పిల్లలకు భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు సఖి కేంద్రంతోపాటు భరోసా కేంద్రాలు, సిబ్బంది షీ టీం గత నెలలో ప్రత్యేక తనిఖీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీలో 89 కేసులను నమోదు చేసుకున్న భరోసా కేంద్రం పోలీసు, వైద్య శాఖను సమన్వయం చేసుకుంటూ వారిని చైతన్యం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాబోయే సంవత్సరం మహిళలకు మరింత అవగాహన సదస్సులను నిర్వహించి అన్ని సందర్భాలలో వారికి అండగా నిలవాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్‌బీడీ ఎస్పీ సత్యనారాయణ, సీఐ కనకయ్య, ఎస్సై గోవర్ధన్, భరోసా సిబ్బంది సఖీ సెంటర్ సిబ్బంది, షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక రవాణాకు అడ్డుకుంటాం

• ప్రజా సంఘాల నాయకులు



నవతెలంగాణ-వంగూరు

అక్రమంగా ఇసుక రవాణాకు అడ్డుకుంటామని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. గురువారం వంగూరు మండలంలోని జాజాల పరివాహక ప్రాంతమైన దుందుభి నదిలో అక్రమ ఇసుక తీయడానికి జేసీబీ మిషన్‌తో దారి చేస్తుండగా ప్రజా సంఘాల నాయకులు, గ్రామ రైతులు అడ్డుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామంలో దుందిభి నది వలన గ్రామ రైతాంగం మొత్తం వ్యవసాయం ఆధారపడిందని, దీనివలన దినసరి కూలీలు వ్యవసాయదారులు అందరికీ ఉపాధి ఉందన్నారు. ఈ నదిలో ఇసుక తరలిస్తే వ్యవసాయం చేయుటకు రైతంగానికి ఆటంకం కలుగుతుంని, దీని వలన గ్రామ ప్రజలందరూ ఉపాధి కోల్పోతారన్నారు. బోరు బావులు ఎండిపోవడంతో వలస వెళ్ళే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ రైతాంగం మొత్తం ఈ అక్రమ ఇసుక రవాణాను వ్యతిరేకిస్తున్నామన్నారు.ఇంతటితో అక్రమ ఇసుకకు అడ్డుకట్ట వేయకపోతే సంబంధిత జిల్లా అధికారులను కూడా కలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ జీలకర సైదులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు గడ్డం చిన్నయ్య, జిలకర ఆంజనేయులు, తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు లక్ష్మయ్య, కేవీపీఎస్ మండల నాయకులు అశోక్, సీఐటీయూ మండల నాయకులు జిలకర పరుశురాముడు, ప్రగతి యువజన సంఘం కోశాధికారి పరశురాములు, యువకులు పరమేష్, పి.శ్రీను, ఆర్.శీను, పీ.మచందర్, మహేష్, గ్రామ యువకులు, రైతులు రాజు రెడ్డి, నరేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని విద్యార్థిని మృతి



నవతెలంగాణ-వెల్దండ

మహబూబ్‌నగర్ జిల్లా బాల్‌నగర్ గురుకుల పాఠశాలలో వెల్దండ మండల పరిధిలోని చోక్కన్నపల్లి గ్రామానికి చెందిన కొమ్ము ఆరాధ్య అనే 10వ తరగతి విద్యార్థి గురువారం ఉరి వేసుకుని మృతి చెందడంతో వెల్దండలో విషాదఛాయన అలుముకున్నాయి. చోక్కన్నపల్లి గ్రామానికి చెందిన రమేష్, రజిత కూతురు ఆరాధ్య గురుకుల పాఠశాలలో ఉంటూ పదో తరగతి చదువుతుంది. పాఠశాలలో ఉరివేసు కొని మృతి చెందిందని తెలియడంతో తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. ఆరాధ్య మృతి పట్ల మండల వాసు పలువురు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఊరుకొండ

మండల పరిధిలోని ఇప్పపహాడ్ గ్రామానికి చెందిన ఇంజమూరి మైసమ్మ(55) గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షన సహాయం కింద రూ.5వేలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొమ్మగోని వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ దుబ్బ వనజ బాలస్వామి, స్కూల్ ఛైర్మెన్ దుబ్బ శివయ్య, దుబ్బ శ్రీశైలం, మాజీ వార్డ్ మెంబర్ గోరటి చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ ఇప్పపహాడ్ గ్రామ అధ్యక్షులు జె.హరికృష్ణ, డీ.శేఖర్ న్నారు.

నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా..

- నూతన రోడ్లు, రోడ్ల మరమ్మతులకు రూ.30 కోట్లు మంజూరు
- ఎమ్మెల్యే కృషి అభినందనీయం
- కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా.. ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అహర్నిశలు శ్రమిస్తున్నారని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. గురువారం మక్తల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ తాజాగా మక్తల్ నియోజకవర్గంలో నూతన రోడ్లు, రోడ్ల మరమ్మతుల కోసం రూ.30 కోట్ల 73 లక్షల నిధులు మంజూరు ఎమ్మెల్యే చేయించారని అన్నారు. నూతన బీటీ రోడ్ల కోసం రూ.15 కోట్లు, ఇతర చోట్ల రోడ్ల మరమ్మతుల కోసం రూ.15 కోట్ల 73 లక్షలు మంజూరయ్యాయని అన్నారు. మాగనూరు మండల పరిధిలో మాగ నూరు నుంచి అచ్చంపేట్ వరకు 4 కిలో మీటర్ల బీటీ రోడ్ నిర్మాణానికి రూ.3 కోట్ల 80 లక్షలు, క్రిష్ణ మండల పరిధిలో క్రిష్ణ ఘాట్ నుంచి గుర్జాల్ గ్రామానికి 2 కిలో మీటర్ల బీటీ రోడ్ నిర్మాణానికి రూ. 2 కోట్ల 40 లక్షలు, ఉట్కూర్ మండల పరిధిలో బిజ్వార్ నుంచి కొత్తపల్లి మీదుగా ధన్వాడకు 2 కిలో మీటర్ల బీటీ రోడ్ నిర్మాణానికి రూ. కోటి 90 లక్షలు, నర్వ మండల పరిధిలో నర్వ నుంచి జక్కన్న పల్లి గ్రామానికి 3 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2 కోట్ల 90 లక్షలు, అమర్ చింత మండలంలో చంద్రఘడ్ స్టేజి నుంచి నందిమల్ల వరకు 1.85 కిలోమీటర్ల నిర్మాణానికి రూ.కోటి 40 లక్షలు, జెడ్పీ రోడ్డు నుంచి ధర్మాపూర్ వరకు 2.52 కిలోమీటర్ల బీటీ రోడ్ నిర్మాణానికి రూ. 2 కోట్లు, ఆత్మకూరు మండలంలో వీర రాఘవపూర్ నుంచి పామపురం వరకు 0.70 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 60 లక్షలు మంజూరయ్యాయని పేర్కొన్నారు. మొత్తం నియోజవర్గపరిధిలో 16.07 కిలోమీటర్ల బీటీ రోడ్ నిర్మాణానికి రూ.15 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఇక రోడ్ల మరమ్మతుల కోసం మక్తల్ మండలంలోని కాచ్‌వార్ నుంచి ఎడివెల్లి గ్రామం వరకు 3.60 కిలోమీటర్ల రోడ్ల మరమ్మతులకు రూ.2 కోట్ల 34 లక్షలు, ముష్టిపల్లి నుంచి అనుగొండ గ్రామం వరకు కిలోమీటర్ రోడ్ మరమ్మతులకు రూ.65 లక్షలు, నర్వ మండల పరిధిలో పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి లంకాల మీదుగా నర్వ వరకు 7 కిలోమీటర్ల రోడ్ల మరమ్మతుల కోసం రూ.4 కోట్ల 55 లక్షలు, మాగనూరు మండల పరిధిలో కొల్పూరు గ్రామం నుంచి ముడుమాల్ గ్రామం వరకు 4 కిలోమీటర్ల రోడ్డు మరమ్మతుత కోసం రూ. 2 కోట్ల 60 లక్షలు, అమరచింత మండల పరిధిలోని నందిమల్ల నుంచి మిట్ట నందిమల్ల గ్రామం వరకు 6.80 కిలోమీటర్ల రోడ్డు మనమ్మతులకు రూ.4 కోట్ల 42 లక్షలు, ఆత్మకూరు మండల పరిధిలోని పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి మేడిపల్లి వరకు 1.80 కిలోమీటర్ల రోడ్డు మరమ్మతుల కోసం రూ.కోటి 17 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. మొత్తంగా నియోజవర్గ పరిధిలో 24.20 కిలోమీటర్ల రోడ్ల మరమ్మతులకు రూ. 15 కోట్ల 73 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. మొత్తం మీద మక్తల్ నియోజవర్గ వ్యాప్తంగా దాదాపుగా అన్ని మండలాల్లో నూతన బీటీ రోడ్లు, రోడ్ల మరమ్మతుల కోసం రూ. 30 కోట్ల 73 లక్షలను ఎమ్మెలే మంజూరు చేయిం చారని అన్నారు. ఏడాదిలోనే నియోజవర్గంలో రహదారుల కోసం దాదాపు 100 కోట్ల వరకు నిధులను మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యేకు దక్కుతు ందని అన్నారు. గతంలో రహదారుల కోసం ఇంత పెద్ద ఎత్తున నిధులు ఎప్పు డు మంజూరు కాలేదని స్పష్టం చేశారు. నియోజవర్గంలోని ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలన్నదే ఎమ్మెల్యే ధ్యేయమని, పదవి కాలం పూర్తయ్యే లోపు ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు కల్పిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. డాక్టర్ వాకిటి శ్రీహరి చేపడుతున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, మండలాధ్యక్షుడు గణేష్ , టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్, మార్కెట్ డైరెక్టర్లు ఫయాజ్, శాలం, సీనియర్ నాయకులు చంద్రకాంత్ గౌడ్, నేతలు నూరుద్దిన్ , శంషుద్దీన్, అస్మొద్దీన్, బోయ నరసింహ, బండారి బాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో ..
విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి

- విద్యా పరిరక్షణ జిల్లా కమిటీ



నవతెలంగాణ - నారాయణపేట

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీకి విరుద్ధంగా విద్యారంగానికి అత్యల్పంగా 7 శాతం నిధులను మాత్రమే కేటాయించి ప్రభుత్వ విద్యారంగా అభివృద్ధిని గాలికి వదిలేసిందని విద్యా పరిరక్షణ కమిటీ నేతలు రెడ్డప్ప, హైమావతి విమర్శించారు. విద్యారంగానికి కనీసం 15 శాతం నిధులు కేటాయించి రాబోయే కాలంలో 20 శాతం పెంచుతామని మొండి చేయి చూయించిందన్నారు. ఈసారి బడ్జెట్ లో కనీస నిధులుగా 15 శాతం కేటాయించి క్రమంగా 20 శాతానికి పెంచాలని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో నిర్వహించిన సమావేశంలో డిమాండ్ చేశారు. 8న జరిగే ప్రదర్శనలు విజయవంతం చేయాలని కోరారు. ఈ ప్రదర్శనకు తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ కార్య నిర్వాహక కార్యదర్శి ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని, విద్య పరిరక్షణ కమిటీ భాగస్వామ్య సంఘాలు అధిక సంఖ్యలో తమ సభ్యులు పాల్గొనేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు వెంకటప్ప, గజలప్ప, ఉదయ్ కుమార్, డీటీఎఫ్ నాయకులు సూర్యచంద్ర, యువజన సంఘం నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్ ఏర్పాటుకు స్థల పరిశీలన



నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండల కేంద్రంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో నూతన పెట్రోల్ బంక్ ఏర్పాటు కోసం స్థలాన్ని నాగర్‌కర్నూల్ ఆర్టీసీ డిపో మేనేజర్ యాదయ్య గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ మాట్లాడుతూ ఆర్టీసీ ఆధ్వర్యంలో నూతనంగా మండల కేంద్రంలో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో స్థానిక తహసీల్దార్ రామకృష్ణయ్య తో కలిసి ఆర్టీసీ డిపో మేనేజర్ తన సిబ్బందితో కలిసి పరిశీ లించారు. స్థలం ఎంపిక తర్వాత ఇన్స్టాల్ చేసి ఎవరైనా ఆసక్తి కలిగి ఉన్నవారికి బంకును లీజ్‌కు ఇచ్చే అవకాశం ఉందని డిపో మేనేజర్ తెలిపారు. ఈ స్థలం కొంత భాగం తమదే అని స్థల యజమాని కోర్టులో కేసు వేశామని పెండింగ్ లో ఉందని తమకు దగ్గరకు వచ్చారని తెలిపారు. భూమికి సంబంధించినా పాత అబ్జెక్షన్స్ ఏమైనా ఉంటే సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ చూసుకు ంటుందని డిపో మేనేజర్ తెలిపారు.

పదోన్నతి ఉత్సాహంతో పాటు బాధ్యతను పెంచుతుంది

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లాలో స్పెషల్ బ్రాంచ్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వర్తిస్తున్న బుచనయ్య ఎస్సైగా పదోన్నతి పొంది గురువారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ను క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే అందించారు. ఎస్పీ బుచన య్య కు రెండు స్టార్లను తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుందని, విధి నిర్వహణలో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మరింత ఉత్సాహంగా పనిచేసి ప్రజలకు మంచి సేవలు అందించాలని తెలిపారు.

వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్

నవతెలంగాణ - నారాయణపేట

వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాదులో వీఆర్ఏ వారసులు శాంతి యుతంగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి తమ గోడు తెలియజేయుటకు వెళ్తున్న సమయంలో వీఆర్ఏ లను పోలీసులు అడ్డుకొని పోలీస్ స్టేషన్‌లో పెట్టి నిర్బంధించారని ప్రభుత్వ నిర్బంధాన్ని నిరసిస్తు గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ దగ్గర నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మద్దతు తెలిపి మాట్లాడుతూ వీఆర్‌ఏలు 2022 సంవత్సరంలో 80 రోజుల సుదీర్ఘ సమ్మె చేశారని, పోరాట ఫలితంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో నెంబరు 81, 85 లను విడుదల చేసి 20,555 మంది వీఆర్ఏ లలో 16,758 మంది వీఆర్ఏ లకు ప్రమోషన్స్ ఇచ్చి ఇతర శాఖల్లో సర్దుబాటు చేసిందని అన్నారు. మిగిలిన 3,797 మంది వీఆర్ఏ ల వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి 19 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్న జీవో ఇచ్చి 19 నెలలు కావస్తుందని, ప్రభుత్వం వీఆర్‌ఏల సమస్యల పరిష్కారం కోసం కమిటీని వేసినప్పటికి ఇప్పటివరకు వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఎద్దేవాచేశారు. వీఆర్‌ఏలు దాదాపు 300 మందికి పైగా మరణించారని, అనేకమంది వీఆర్ఏ వారసులు ఆత్మహత్యలు చేసుకుంటున్న ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇచ్చిన జీఓ 8, 85 అమలు చేయకుండా అరెస్టులు చేయటం అన్యాయమని అన్నారు. ప్రజా ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వీఆర్‌ఏల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ ఏ ఓ జయసుధకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమములో అంజి, నవీన్, నరేందర్, రాజు రమేష్, హిందూ రాజు, నర్సిములు, అంజి, అలీం, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు : ఎస్పీ



నవతెలంగాణ - మక్తల్

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు. గురువారం నేషనల్ హైవే ఎన్‌హెచ్-167 మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారిపై మక్తల్ సీఐ చంద్రశేఖర్ , ఎస్ఐ భాగ్య లక్ష్మి రెడ్డి, ఆర్ అండ్ బీ ఏఈ అభిషేక్ రెడ్డి, కాంట్రాక్టర్ మధు వర్మలతో కలిసి జక్లేర్ చౌరస్తా నుంచి కాచ్ వార్ గ్రామ రోడ్డు, మంతన్ గోడ్ క్రాస్ రోడ్, దండు క్రాస్ రోడ్, నల్లజానమ్మ టెంపుల్, మక్తల్ బస్టాండ్ చౌరస్తా, కన్యక పరమేశ్వరి దేవాలయం క్రాస్ రోడ్, దాసరపల్లి క్రాస్ రోడ్ వరకు మొత్తం రోడ్డు ప్రమాదాలు జరిగే యాక్సిడెంట్స్ ప్రోన్ ఏరియాస్‌ను గుర్తించి అక్కడ రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్ ని, రోడ్డు మలుపుల దగ్గర, క్రాస్ రోడ్స్ వద్ద, గ్రామాల నుంచి ప్రధాన రహదారికి కలిసే చోట ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని సీఐ చంద్ర శేఖర్, ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డిలు ఎస్పీకి వివరించారు. నేషనల్ హైవే మరికల్ నుంచి కృష్ణ 54 కిలోమీటర్ల వరకు గ్రామాల నుంచి ప్రధాన రహదారిపైకి వచ్చే ప్రతి రోడ్డు మార్గాన స్పీడ్ బ్రేకర్లు లేని చోట వేయించాలని, వాటికి వైట్ పెయింట్‌తో కలర్స్ వేయించాలని ఎస్పీ సూచించారు. నేషనల్ హైవే పై రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రధాన చౌరస్తాల్లో బ్యారికేట్స్ ఏర్పాటు చేయాలని, స్పీడ్ నియంత్రణకు స్పీడ్ నియంత్రణ సూచికలు ఏర్పాటు చేయాలని, మలుపుల దగ్గర రేడియం స్టిక్కర్స్ తో బోర్డ్స్ వేయించాలని హైవే అధికారులకు సూచిం చారు. రాత్రి సమయంలో రహదారిపై వాహనాలు నిలిచి ఉండడంతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున హైవే పెట్రోల్ వాహ నాలు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ రోడ్డుపై ఎలాంటి వాహనాలు నిలవకుండా తగు చర్యలు తీసుకోవాలని, మిగతా వాహనాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజిబుల్ పోలీసింగ్‌గా ఉండి విధులు నిర్వర్తించాలని పోలీసులకు సూచించారు. వాహనాల వేగ నియంత్రణకు 80కి.మీ స్పీడ్ దాటితే చలన్స్ విధించాలని, వాహనదారులకు కనిపించే విధంగా ఇంకా కొన్ని స్పీడ్ నియంత్రణ సూచికలు అవసరమైన చోట ఏర్పాటు చేయించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. గత సంవత్సరం జరిగిన రోడ్డు ప్రమాదాల కంటే ఈ సారి ఏకువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రజలకు, వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసులకు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రజల సహకరించాలని కోరారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని ..
ఎంఈఓకు వినతి



నవతెలంగాణ - ధన్వాడ

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని మధ్యాహ్న భోజన పథకం ఏఐటీయూసీ అనుబంధం మధ్యాహ్న భోజన కార్మిక సంఘం కార్యవర్గ సభ్యులు పీ. వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం ఎంఈఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, కోడిగుడ్లను ప్రభుత్వమే అందించాలని, మార్కెట్లో ఒక్క కోడిగుడ్డు రూ. 8లకు లభిస్తుందని, మూడు రూపాయల నష్టంతో విద్యార్థులకు ఎలా అందిస్తారని అన్నారు. ప్రభుత్వమే కోడిగుడ్లను సరఫరా చేయాలని, మార్కెట్ ధరలకు అనుకూలంగా మెస్ చార్జీలు రూ.25 లకు పెంచాలన్నారు. వంట కార్మికులను తొలగించకుండా జీఓను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వంట సందర్భంలో జరిగిన ప్రమాదాలకు బీమా సౌకర్యం కల్పించాలన్నారు. గత 9 నెలలుగా కోడిగుడ్ల బిల్లులు చెల్లించాల్సి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేఖమ్మ , ఎర్రమ్మ , సువర్ణ , లక్ష్మి , అనురాధ , హేసీనభేగం తదితరులు పాల్గొన్నారు.

అలుగును పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ - ఊట్కూర్

మండలంలోని చిన్నపొర్ల - పెద్ద పొర్ల గ్రామాల మధ్య ఉన్న చిన్నపొర్ల గ్రామ చెరువు అలుగు దగ్గర తహసీల్దార్ చింతారవి ఎంపీడీవో ధనంజయ గౌడ్, పంచాయత్ రాజ్ ఇరిగేషన్ ఏఈలు అలుగు ప్రదేశాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు.. అధికారులు గురువారం అలుగు ప్రదేశాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఇరు గ్రామాల ప్రజలకు విద్యార్థు లకు రాకపోకలకు ఇబ్బందికరంగా మారిన విషయం విధితమేనని, ఇటీవల అలుగు వద్ద నెలకొన్న సమస్యను ఎమ్మెల్యే పరిశీలించి సమస్యలను పరిష్క రించాలని ఆదేశించడంతో ఇరు గ్రామాల ప్రజల నుంచి సమస్యను అడిగి తెలుసు కున్నారు. సమస్య పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని అధికారులు పేర్కొన్నారు .కార్యక్రమంలో ఆయా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధి పొందాలి

- ఎస్సీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఆనంద్ కుమార్



నవ తెలంగాణ - ఊట్కూర్

మహిళలు స్వశక్తితో స్వయం ఉపాధి పొందాలని ఎస్సీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఆనంద్ కుమార్ అన్నారు. గురువారం మండలం పెద్ద జట్రం గ్రామంలోని రైతు వేదిక భవనంలో షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ సంయుక్త ఆధ్వర్యంలో స్వయం ఉపాధి పొందడంపై మహిళలకు మూడు నెలల ఉచిత కొట్టు శిక్షణ కేంద్రాన్ని న్యాక్ డైరెక్టర్ రాజిరెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శిక్షణ నైపుణ్యం రాష్ట్రమంతా ఇస్తున్నట్లు తెలిపారు. ఇంత వరకు 11,000 మంది శిక్షణ పొంది 9,000 మంది ఉద్యోగాలు సాధించారన్నారు. శిక్షణ కొరకు ఇంత వరకు 120 కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు. వివిధ రంగాల ద్వారా ఒప్పందం చేసుకుని శిక్షణ ఇస్తామన్నారు. రాష్ట్రంలో 20 శిక్షణ కేంద్రాల ద్వారా శిక్షణ పొందిన వారు స్వయం ఉపాధిలో అభివృద్ధి సాధించారని తెలిపారు. మహిళలకు నారాయణపేట జిల్లాలో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ అందజేసి అనంతరం ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తామని తెలిపారు. ప్రస్తుతం శిక్షణ పొందిన వారు పాఠశాలలు హాస్టల్స్ యూని ఫామ్ కొట్టడానికి కలెక్టర్ ఆధ్వర్యంలో ఆర్డర్లు పొంది పని ప్రారంభించి ఉపాధి పొందవచ్చు అన్నారు. అనంతరం న్యాక్ డైరెక్టర్ రాజిరెడ్డి మాట్లాడుతూ నాక్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లాలో ఎస్సీ కార్పొ రేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 35 మంది మహిళలకు 90 రోజుల పాటు శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు ఉచి తంగా అందజేస్తామని తెలిపారు. దేశంలో అనేక సంస్థలు నాక్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకొని ఉద్యో గాలు పొందుతున్నాయని తెలిపారు. జేసీబీ ఆపరేటర్ కన్స్ట్రక్షన్స్ సూపర్వైజర్ ల్యాండ్ సర్వే ట్రైనింగ్ ఆడపిల్లలకు స్వయం ఉపాధి రంగం తది తర వాటిపై 20వేల మందికి ఇంతవరకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ ఈజీఎం డీఆర్డిఓ లాంటి సంస్థలు వారి సౌజన్యంతో ఇతర ప్రైవేటు సంస్థలు కూడా శిక్షణ తీసుకుని వారికి ఉపా ధి అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఈ. డి.ఎస్సీ కార్పొరేషన్ అబ్దుల్ కలీల్, డీపీఆర్ ఓ రషీద్, మండల్ స్పెషల్ ఆఫీసర్ ఉమా పతి,ఎడి నాక్ శివశంకర్, కో ఆర్డినేటర్ హాజమ్మ, మాజీ సర్పంచ్ శైలు గౌడ్,అశోక్ బాబు, కథలాప్ప తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీ.. జీవుల మనుగడకు ముప్పు

- టీపీఎఫ్ రాష్ట్ర నాయకులు ప్రభాకర్



జోగులాంబ గద్వాల :

ఇథనాల్ కంపెనీతో జీవ మనుగడకు ముప్పు వాటిల్లుతుందని టీపీఎఫ్ రాష్ట్ర నాయకులు శంకర ప్రభాకర్ అన్నారు. పెద్దదన్వాడ దగ్గర జీవ మను గడకు ముప్పు వాటిల్లే ఇథనాల్ కంపెనీ రద్దుచేయాలనీ గత 15 రోజులుగా దీక్షలు చేస్తున్న గ్రామాల ప్రజలు దీక్షలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్ మాట్లాడుతూ జీవ మనుగడకు ముప్పును తెచ్చే దిశగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల కుట్రలో ఈ ఇథనాల్ కంపెనీ ఇక్కడకు రావడమని రాష్ట్రంలో చాలా చోట్ల ప్రమాదకర కంపెనీలను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు పునుకున్నాయని ఇలాంటి కంపెనీలను ప్రజా పోరాటాల ద్వారా తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలో గానీ రాష్ట్రంలోగానీ ప్రజాసమస్యలను మరిచి పాలక ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని మీ దగ్గరకు వచ్చే ప్రజా ప్రతి నిధులను నిలదీయాలని స్థానిక ఎంఎల్ఏ. ప్రతి పక్షనేత కంపెనీ నిర్మాణంలో ప్రమేయం ఉన్నదని కంపెనీని రద్దు చేసే బాధ్యత మిదేనని ప్రజలు తలుసుకుంటే మికు రాజకీయ భవిష్యత్తు ఉండదని ప్రాణాంతక కంపెనీ వెంటనే రద్దు చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు .నాగన్న. నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాలి

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్

నవతెలంగాణ-అచ్చంపేట

సమాచార హక్కు చట్టంపై అందరికీ అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులకు ఉండాలని నాగర్‌కర్నూల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన గంగాపురం రాజేందర్ ను గురువారం సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. సందర్భంగా గంగాపురం రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల కొరకు ఏర్పాటు చేయబడిన వ్యవస్థను జవాబు దారితనంతో అవినీతి రహితంగా పని చేయాలంటే ప్రజలు తమ బాధ్యతను సక్రమంగా పోషించాలన్నారు. ప్రజలందరికీ సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించి వారిని చైతన్య పరిచి సహ చట్టాన్ని సమర్థవంతంగా వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని కమిటీ సభ్యులను కోరారు. వివిధ ప్రభుత్వల శాఖల ద్వారా ఆయా గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను, కేటాయించడానికి ఖర్చుల వివరాలను తెలుసుకునే బాధ్యత ప్రజలకు ఉంటుందన్నారు. కొన్ని ప్రభుత్వాలు ఈ సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి అజీజ్, కోశాధికారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



షాంపూరి గణేష్ కుటుంబానికి అండగా..
బృంగి హాస్పిటల్ యాజమాన్యం

నవతెలంగాణ -వెల్దండ

మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన షాంపురి గణేష్ బృంగి ఆస్పత్రి హైదరా బాద్‌లో మార్కె టింగ్ మేనేజర్‌గా పనిచేస్తూ గత కొన్ని రోజుల క్రితం జడ్చర్ల - కోదాడ జాతీయ రహదారి శ్రీశైలం క్రాస్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతి చెందిన షాంపూరి గణేష్ కుటుంబాన్ని బృంగి హాస్పిటల్ యాజమాన్యం గురువారం పరామర్శించి ఓదార్చి అండగా మేమున్నామంటూ రూ . 2.50 లక్షల ఆర్థిక సహాయం, బృంగి హాస్పిటల్ మార్కెటింగ్ స్టాఫ్ రూ. 90 వేలు అందజేశారు. భవిష్యత్తులో గణేష్ కుటుంబానికి భృంగి హాస్పిటల్ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని వారు ఈ సందర్భంగా గణేష్ కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బృంగి హాస్పిటల్ యజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
శుక్రవారం | ఫిబ్రవరి 07, 2025 | www.navatelangana.com

మార్చి2న చలో ధర్నాచౌక్ పోస్టర్ల ఆవిష్కరణ

- సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ స్టేట్ సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణ కేంద్రంలోని బాయ్స్ హై స్కూల్‌లో మార్చి 2న యూపీఎస్‌పై యుద్ధభేరి పేరుతో హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ దగ్గర నిర్వహించే భారీ బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఏప్రిల్ 1, 2025 నుంచి కేంద్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు ప్రవేశపెట్టబోయే యూపీఎస్ విధానాన్ని సంఘాలకు అతీతంగా సంఘటితంగా వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు. ఇప్పుడు పూర్తిస్థాయిలో వ్యతిరేకించకపోతే వ్యతిరేక పోరాటాలు చేయకపోతే 20 సంవత్సరాల క్రితం పరిస్థితులు మళ్లీ పునః రావృతమ వుతాయని అన్నారు రిటైర్మెంట్ అయ్యే ఉద్యోగికి చాలీచాలని పెన్షన్ రెండువేల నుంచి నాలుగు వేల మధ్య వస్తుందని, మార్చి 2 న ధర్నా చౌక్‌కు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రభుత్వానికి ఆవేదనను తెలియపరచాలని కోరారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర సహాధ్యక్షులు విష్ణు, జిల్లా అధ్యక్షులు నాగ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి , జిల్లా కోశాధికారి వన్నువాడ రమేష్ కుమార్ , జిల్లా సహా అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, అలంపూర్ మండల అధ్య క్షులు కృష్ణ, పాఠశాల హెడ్మాస్టర్లు అమరేందర్ రెడ్డి, శ్రీనివాసులు , జిల్లా సాహిత్య కమిటీ సభ్యులు నాగరాజు, జిల్లా కార్యదర్శి జగదీష్ ,మస్తాన్ , వివిధ డిపా ర్ట్మెంట్ ఉద్యోగులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు అవగాహన



నవతెలంగాణ - ధరూర్

మండలంలోని గూడెందొడ్డి గ్రామంలో గద్వాల సహాయ కార్మిక అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ భవన , ఇతర నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డ్ నమోదు విధానం , కార్డ్ పొందటం వల్ల లబ్ది దారులకు చేకూరే ప్రయోజనాలు వివరించారు. 18సంవత్సరాల వయసు నుంచి 59 సంవత్సరాలలోపు వయసు గల భవన నిర్మాణ, ఇతర నిర్మాణ రంగాలలో పనిచేసే తాపీ మేస్త్రి, పెయింటర్, కార్పెంటర్ తదితర 50 రకాల బిల్డింగ్ కార్మికులు అర్హులని అన్నారు. ఈ అర్హతలున్న కార్మికులు మీసేవ లో కేవలం రూ.110ల రుసుము చెల్లించి, అక్కడ వారి అప్లికేషన్‌ను ఎంట్రీ చేయించి లేబర్ ఆఫీస్‌ను నేరుగా సంప్రదించి కార్డ్‌లు పొందాలని వివరించారు. లేబర్‌కార్డులు చేయిస్తామని మధ్య వర్తులు, దళారులు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మి వారి చేతిలో మోసపోవద్దని ఈ సూచించారు. ఇలా ఎవరైనా మోసపోయిన వారు ఉంటే కార్డ్ లు చేయిస్తామని అక్రమంగా డబ్బులు వసూలు చేసే వారిపై సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు నమోదు చేయాల్సిందిగా ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో సహయ కార్మిక అధికారి వేణుగోపాల్, జూనియర్ సహాయకుడు మోహిను పాషా , అలాగే టీయూసీఐ (అనుబంధం) తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మికుల సంఘం గద్వాల జిల్లా అధ్యక్షులు చింతారేవుల కృష్ణ, గుద్దెందొడి కార్మికులు డీ. పరుషరాము. , గోవిందు, కేశవులు, మున్నెప్పా, ఆంజనేయులు , నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలను పరిష్కరించాలని ..
తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ - గట్టు

భూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మాజీ ఎంపీటీసీ కృష్ణ గురు వారం తహసీల్దార్ కార్యాలయంలో తాహసీల్దార్‌గా సలీముద్దీన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. గట్టు మండలంలో భూ సమస్యలు చాలా పెండింగ్లో ఉన్నాయని తహసీల్దార్‌కు వివరించారు. ఇందుకు తహసీల్దార్ సాను కూలం గా స్పందించి భూ సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని సూచి ంచారు. అనంతరం ఆయన్ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో చాగదోణ మాజీ ఉపసర్పంచ్ వీరేష్ , చిన్నోనిపల్లి వాగుబాయ్ ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

నూతన వరుడిని ఆశీర్వదించిన ..
మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ - గట్టు

మండలంలోని బల్గెర గ్రామంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు సోదరుడు బాసుగోపాల్ కృష్ణ వివాహం శుక్రవారం ఉండగా గురువారం మాజీ మంత్రి నింగి రెడ్డి నిరంజన్ రెడ్డి పెళ్లి కుమారుడికి నూతన వస్త్రాలు అందజేసి, అక్షింతలు వేసి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు,మాజీ గ్రంథాలయ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి, చిన్న తిమ్మప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, ఎస్.రాము నాయుడు, రాయపురం వీరేష్, నూరు పాషా, రాజు నాయుడు, కురువ పల్లయ్య, వీరభద్రప్ప, జమలద్దీన్, వెంకటరమణ, వేమారెడ్డి, సాయికుమార్, వెంకటేష్, ఆంజనేయులు, హనుమంతు, భీమేష్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సప్లయర్‌షాప్ ప్రారంభం



నవ తెలంగాణ - గట్టు

మండలంలోని బల్గెర గ్రామానికి చెందిన కొమ్ముల పుల్లయ్య, ఇషాక్ నూతన సప్లయర్ షాప్ ప్రారంభోత్సవానికి జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులుబాసు హనుమంతు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలి పారు. అనంతరం, షాప్ యజమాన్యులు బాసు హనుమంతు నాయుడును పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ క్రాప్ బుకింగ్‌ను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

డిజిటల్ క్రాప్ బుకింగ్‌ను జిల్లా వ్యవసాయాధికారి సక్రియ నాయక్, గద్వాల డివిజన్ సహాయ వ్యవసాయ సంచా లకులు సంగీత పరిశీలించారు. గద్వాల మండలం లోని ప్రతీ గ్రామంలోని సర్వే నంబర్ లో పంట సమోదును డిజిటల్ క్రాప్ బుకింగ్ యాప్ లో చేయాలనిధికారి సక్రియా నాయక్ సూచించారు. గద్వాల మండలంలోని గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులు వివరాలు నమోదు చేస్తుండగా వ్యవసాయ సహాయ సంచాలకులు సంగీతలక్ష్మి పరిశీలించి మాట్లాడారు. రైతులు సాగు చేసిన పంటలకు ఎరువులు సమకూర్చుకోవడం, దిగుబడి ఆధారంగాఏర్పాటు చేయడానికి ఈ వివరాలు అనుగుణంగాకొనుగోలు కేందాఉపయోగ పడతాయని తెలిపారు. ఈ మేరకు రైతులు పూర్తి సమాచారం అందచేయా లని సూచించారు. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయాధికారులు ప్రతాప్ కుమార్, ప్రవళిక, రవి కుమార్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి చేయాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల భద్రత, పోషణ,ఆరోగ్య, విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. గురువారం ఐ.డీ.ఓ.సీ సమా వేశం హాల్‌లో భద్రత, పోషణ, సాధికారత, ఆరోగ్య శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ మహిళలను బలోపేతం చేయడం ద్వారా పిల్లల సమస్య లను సమర్థంగా పరిష్కరించవచ్చని అన్నారు. బాల్య వివా హాల నిరోధం అత్యంత ముఖ్యమని,18 సంవత్సరాలు నిండే వరకు ఆడపిల్లలు, 21 సంవత్సరాలు నిండే వరకు మగ పిల్లలు వివాహం చేసుకోవద్దనే అవగాహన తల్లిదండ్రులకు కల్పించాలని సూచించారు. ముఖ్యంగా గట్టు, కె.టీ.దొడ్డి మండలాల్లో ఈ అవగాహన కార్యక్రమాలను మరింత బలపర్చాలని ఆదేశించారు. 15 నుంచి 18 ఏళ్ల వయస్సు కీలకమైన దశ కావడంతో, ఈ దశలో పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ ఎంతో ముఖ్యమని అన్నారు.10వ తరగతి, ఇంటర్ విద్యార్థులు మధ్యలో విద్యాభ్యాసం మానేసిన విద్యా ర్థులు తిరిగి పాఠశాలలు, కళాశాలలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రక్తహీనత (అనీమియా) నివారణ కోసం గ్రామీణ స్థాయిలో రక్తపరీక్షలు నిర్వహించి, విద్యార్థు లకు సరైన పోషణ అందేలా చూడాలని అధికా రులను ఆదేశించారు. గ్రామీణ మహిళా సంఘాలు ప్రభుత్వ అనుకూల అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యూనిఫామ్ కుట్టడం వంటి స్వయం ఉపాధి కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని, గ్రామ స్థాయిలో సక్రమంగా పని చేయాలని, ఉత్సాహంతో చురుకుగా పాల్గొని సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,యూనిసెఫ్ స్టేట్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ, ఏపీడీ నరసింహులు,గ్రామ సంఘాల ప్రతినిధులు,సహాయకులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయడంలో విఫలం

- కలెక్టరేట్ ముందు నిరసన ధర్నా
- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బీ. ఆంజనేయులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రెండవ ఏఎన్ఎంలకు ఇచ్చిన హామీని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బీ. ఆంజనేయులు అన్నారు. గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టర్ రేట్ ముందు ధర్నా చేసి అనంతరం డీ ఎం హెచ్ ఓ కార్యాలయంలో డీఎం హెచ్ ఓ సిద్ధప్పకి 17వ తేదీన నిరవధిక సమ్మె కు సంబదించిన నోటీసుతో తోపాటు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం 2024 సెప్టెంబర్ లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రెండవ ఏఎన్ ఎం లను రెగ్యులర్ చేయాలని నిరవధిక సమ్మె చేశా మని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇతర నాయకులు సమ్మె శిబిరానికి వచ్చి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే రెండవ ఏఎన్ఎం సమస్యలను అన్నింటినీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బీ ఆంజనేయులు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫల మైందని అన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయా లని లేని పక్షంలో బీ.ఆర్.ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ పడుతుందని అన్నారు. ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన నోటిఫికేషన్ లో 2వ ఏఎన్ఎం ల పోస్టులను పెంచాలని,100శాతం గ్రాస్ సాలరీ ఇవ్వాలని, అర్హులకి రూ.10 లక్షల గ్రాట్యూటీ ,10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, పెండింగ్లో ఉన్న ఏడు నెలల పీఆర్సి వెంటనే చెల్లించాలని తదితర సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఈ నెల 17 వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీ యూసీ జిల్లా కోశాధికారి ఆశన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాజీ నాయకులు మహేష్, 2వ ఏఎన్ఎం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పద్మ,2వ ఏఎన్ఎం నారాయణమ్మ, మాధవి, మర్త, పార్వతి, సుధారాణి, కిస్టమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు పొందిన ఉత్పత్తులనే కొనుగోలు చేయాలి

- అదనపు కలెక్టర్ నర్సింగరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రామాణికంగా గుర్తింపు పొందిన ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. గురువారం ఐ.డీ. ఓ.సీ కార్యాలయంలోని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, హైదరాబాద్ బ్రాంచ్ ఆఫీస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెన్సిటైజేషన్ అవగాహన కార్యక్ర మంలో జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. బీఐఎస్ సీఏఆర్ఈ యాప్ ద్వారా సంబంధిత రంగాలకు సంబంధించిన ప్రమాణాలను తెలుసు కోవడం, డౌన్‌లోడ్ చేసుకునే విధానాన్ని పీ.వి శ్రీకాంత్, డైరెక్టర్, హెడ్, డైరెక్టర్ తమ్మిడి సుజాత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. ఈ సందర్భ ంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రామాణిక ఉత్ప త్తుల నాణ్యతా తనిఖీలు, మార్కెట్‌లోని నాసిరకం ఉత్పత్తులను నియంత్రించే చట్టాలపై జిల్లాలోని అధికారులకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్ర మం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఇండియన్ స్టాం డర్డ్స్ ఆర్గనైజేషన్, వారి సెక్టార్-నిర్దిష్ట ప్రమాణాలు మరియు సర్టిఫికేషన్ వివరాల గురించి అవగాహన కల్పించాలన్నారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలను మరింతగా అనుసరించి, నాణ్యమైన ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. బీఐఎస్ యాప్ వినియోగదారులకు ఉత్పత్తుల ప్రమాణాలు, హాల్మార్క్, లైసెన్సు వివరాలు,రిజిస్ట్రేషన్ నంబర్లను సులభంగా తనిఖీ చేయగలుగుతుందని అన్నారు.ఈ యాప్ ద్వారా వినియోగదారులు నాణ్యమైన ఉత్పత్తులను ఎంపిక చేసుకోగలరని, అలాగే నాణ్యత లోపం లేదా దుర్వినియోగం గురించి ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. బీఐఎస్ సీఏఆర్ఈ యాప్ వినియోగదారుల హక్కులను రక్షించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలను అవగాహన పెంచడం, ఉత్పత్తుల ప్రామాణీకరణను అనుస రించడం, నాణ్యమైన ఉత్పత్తుల వినియోగంపై ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలి

- మండల హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్‌వైజర్, హెల్త్ అసిస్టెంట్ సోమశేఖర్



నవ తెలంగాణ - గట్టు

చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్‌వైజర్, హెల్త్ అసిస్టెంట్ సోమశేఖర్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. జాతీయ కృమినాశక దినోత్సవ సందర్భంగా హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్ వైజర్, హెల్త్ అసిస్టెంట్ సోమశేఖర్ మాట్లాడుతూ ఈ నెల ఫిబ్రవరి 2025న జాతీయ కృమినాశక దినం 10.02.2025 మాప్-అప్ డే 17.02.2025. వయస్సు 1-19 ఏళ్ల పిల్లలు యువతకు అల్బెండాజోల్ మాత్రలు వేయాలని, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు ఏ డబ్ల్యు సీ పిల్లలు నివసించే, చదివే, ఆడే, పనిచేసే అన్ని ప్రదేశాల్లో మాత్రలు పంపిణీ చేయాలన్నారు. 1-19 ఏళ్ల పిల్లలువయసు గుంపు మోతాదు నివేదన విధానం 1-2 సంవత్స రాలు అరమాత్ర రెండు చెంచాల మధ్య చూర్ణం చేసి నీటిలో మింగాలి, 2-3 సంవత్సరాలు ఒక మాత్ర రెండు చెంచాల మధ్య చూర్ణం చేసి, నీటిలో మింగాలన్నారు. 3-19 సంవత్స రాలు ఒక మాత్ర నమిలి నీటిలో మింగాలని అన్నారు. ఆరోగ్య శాఖ బాధ్యతలు.. పిల్లలందరికీ అల్బెండా జోల్ మాత్రలు అందుబాటులో ఉండేలా పాఠశా లలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఇతర ప్రదేశాలకు సమయానికి పంపిణీ చేయాలన్నారు. ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బందికి తగిన శిక్షణ కల్పించాలన్నారు. రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, నివాస స్థాయిలో సమన్వయ సమావేశాలు నిర్వహించాలన్నారు. లిఖితపూర్వక నివేదిక ఫార్మాట్లు ఐ ఈ సి (సంగతి పెంపు సామగ్రి) పంపిణీ చేయాలని సూచించారు పర్యవేక్షణను నిరం తరం చేపట్టాలన్నారు. మాత్రలు తినడానికి తిరస్క రించే లేదా సంకోచించే పిల్లలు, విద్యా సంస్థలను చైతన్యపరచాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలలు , కళాశాలల యాజమాన్యాలను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. స్థానిక నాయకులు, మతపెద్దలు, యువతను కలుపుకొని అవగాహన కల్పించాలన్నారు. పిల్లల సంరక్షణ కేంద్రాలు, కూలీల వసతి గృహాలు, అనాథాశ్ర మాలలో పిల్లలకు మాత్రలు అందజే యాలని పేర్కొన్నారు. పాఠశా లలో/ కళాశాలలో చేరని పిల్లలకు ఆరోగ్య కేంద్రాల్లో మాత్రలు ఇవ్వాలన్నారు.అధ్యాపన, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖలతో సమన్వయం చేపట్టాలన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయికి సమయానికి నివేదికలు సమర్పించాలన్నారు. అల్బెండాజోల్ వల్ల బహుళంగా తలెత్తే అనర్థాలైన కడుపునొప్పి, వాంతులు వంటి సమస్యలకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల కోసం అంబులెన్స్ అందు బాటులో ఉంచాలని సూచిం చారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఇన్‌చార్జీ హెడ్మా స్టర్ నరసిం హులు గౌడ్ , ఏఎన్ఎంలు , మండల పీఎస్ యూపీ ఎస్, హై స్కూల్ హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లాలోని టీజీ బీసీ స్టడీ సర్కిల్ నందు డిగ్రీ ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ, యువకులకు ఎస్. ఎస్. సీ, ఆర్ ఆర్ బీ , బ్యాంకింగ్ సేవలలో ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు టి.జి.బి.సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.రాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 100 రోజులు ఉచిత కోచింగ్ కొరకు బీసీ విద్యార్థు లకు 75శాతం ఇతర విద్యార్థులకు 25శాతం రిజర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయిం చినట్లు తెలిపారు. ఈనెల 9వ తేదీ వరకు ఆన్‌లైన్ వెబ్సైట్ www.tgbcstudycircle.cgg.gov.in దరఖాస్తు చేసుకోవాలని పేర్కొ న్నారు. వయోపరిమితి 39 సంవత్సరాలు ఉండి, తల్లిద ండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతం వారికి రూ.1.50 లక్షల లోపు పట్టణ ప్రాంత వాసులకు రూ. 2 లక్షల లోపు కలిగి ఉండాలని అన్నారు. ఫిబ్రవరి 15 నుంచి కోచింగ్ తరగతులు ప్రారంభం చేస్తున్నట్లు, అనంతరం స్టడీ మెటీరియల్ ఇవ్వనున్నట్లు తెలిపారు.ఇతర వివరాలకు ఫోన్ నెంబర్: 08546-293022, సెల్ నెంబర్: 9985434941 కి సంప్రదించాలని ఈ అవకాశాన్ని అర్హత గల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

లేబర్ కార్డు ప్రయోజనాలు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

భవన , ఇతర నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డు నమోదు విధానం, కార్డు పొందడం వలన లబ్ధిదారులకు చేకూరే ప్రయోజనాలు వివరించుటకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు సహాయ కార్మిక అధికారి వేణుగోపాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ధరూర్ మండలంలోని గుడ్డెం దొడ్డి గ్రామంలో భవన ఇతర నిర్మాణ రంగాలలో పనిచేసే కార్మికులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సం. నుంచి 60 సం. వరకు వయసు కలిగిన అందరూ మీ సేవలో కేవలం రూ. 110/- రుసుం చెల్లించి వారు అప్లికేషన్ ను ఎంటర్ చేయించి లేబర్ ఆఫీస్‌కు నేరుగా సంప్రదించి కార్డులు పొందవచ్చని తెలిపారు. లేబర్ కార్డులు ఇస్తామని మధ్యవర్తులు దళారులు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మకుండా వారి చేతిలో మోసపోవద్దని సూచించారు. ఈ విషయంలో మోసపోయిన వారు ఉంటే డబ్బులు వసూలు చేసే వారి పైన సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నమోదు చేయవలసిందిగా ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సహాయకుడు మోహిన్ పాషా, టి యు సి ఐ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల జిల్లా అధ్యక్షులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పామాయిల్‌తోటను పరిశీలించిన మాజీమంత్రి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల/గట్టు

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బలిగెర వెళ్లే మార్గ మధ్యలో మిట్టదొడ్డి గ్రామ సమీపంలో ఉన్న మిట్టదొడ్డి గ్రామానికి చెందిన నరసింహారెడ్డి పామాయిల్ తోటను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆ తోటకు వెళ్లి తోటలో ఉన్న పామాయిల్ ప్రతి చెట్టును క్షుణ్ణంగా పరిశీ లించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ ఈ పామాయిల్ తోట లకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి ను ఇస్తూ అధిక మొత్తంలో లాభా లను రైతులకు ఇచ్చే పంట అని అన్నారు. మూడు సంవత్సరాలేలోపే మంచి దిగుబడి పంట వచ్చేలా కృషి చేస్తున్న రైతును మంత్రి గారు అభినందించారు. పంట వచ్చే సమయం కాబట్టి ఈ రెండు నెలలు చెట్లకు నీళ్లు పుష్కలంగా ఉండాలి అని రైతుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, కురువ పల్లయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, భద్రయ్య వేమారెడ్డి, జమాలుద్దీన్, మాల వీరేష్, మత్తాలి, నేష వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'సీఎంఆర్ బియ్యం పంపిణీ పూర్తి చేయాలి'



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్రంలో ఖరీఫ్ 2024-25 పంటకు సంబంధించిన సీఎం ఆర్ డెలివరీని వెంటనే పూర్తి చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ,కంజ్యూమర్ అఫైర్స్, ఫుడ్, సివిల్ సప్లైస్, కమిషనర్ ఆఫ్ సివిల్ సప్లైస్ డి.ఎస్.చౌహాన్, అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లతో సీ ఎం ఆర్ డెలివరీ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ కు ఐడీఓసీ కార్యాలయం నుంచి జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, డీఎస్ఓ స్వామి కుమార్, జిల్లా మేనేజర్ విమల తదితరులు పాల్గొని మాట్లాడుతూ "ఖరీఫ్ 2024-25 కు సంబంధించి, సీ.ఎం.ఆర్ రైస్ డెలివరీలను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి రైస్ మిల్లులో నిలువ ఉంచిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఖరీఫ్ 2024-25 పంటకు సంబంధించి ఇప్పటివరకు ఇవ్వని బ్యాంకు గ్యారెంటీ లను బ్యాంకు మేనేజర్ లతో మాట్లాడి త్వరగా తెప్పించుకోవాలన్నారు. క్వాలిటీ గల సన్న బియ్యాన్ని సమర్థవంతంగా డెలివరీ చేయించుకోవాలని సూచించారు. రబీ 2024-25 పంటకు సంబంధించి, అవసరమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్, ప్యాడీ క్లీనర్లు, గన్నీ బ్యాగులు వంటి ప్రాథమిక వనరులను ముందుగానే సమకూర్చుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఆన్ లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సీఐ

నవతెలంగాణ వెల్దండ



ఆన్ లైన్ మోసాల పట్ల ఎల్లవేళలా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వెల్దండ సిఐ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం వెల్దండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ జాగ్రత్త దివాస్ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ స్మార్ట్ ఫోన్ వాడుతున్నారని ఫోన్లో ద్వారా సైబర్ మోసాలకు పాల్పడేందుకు అపరిచిత వ్యక్తుల అవకాశాలను వాడుకుం టున్నారన్నారు.అజాగ్రత్తగా వివరిస్తే ఓటిపి తదితర కార్యక్రమాల ద్వారా మన ఖాతాలోని డబ్బులను దొంగిలిస్తున్నారని మనం జాగ్రత్తగా ఉండడంతో పాటు మన ఇండ్లలోని తల్లిదండ్రులకు సైతం సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండేలా సూచనలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కురుమూర్తి, కళాశాల ప్రిన్సిపల్ గోపాల్ రావు పాల్గొన్నారు.

యువతకు శభ ముహూర్తం

- వలసల జిల్లాలో ఉద్యోగ అవకాశాలు
- స్కిల్ కేంద్రాల ఏర్పాటుతో నైపుణ్యం పెంపుదల
- తెలంగాణ రాష్ట్ర యువతకు మహర్దశ
- యువతకు ఉపాధి రావాలంటే నైపుణ్యం పెంపొందింప చేసుకోవాలి
- సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ కల్వకుర్తి

నవ తెలంగాణ మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

యువత లో నైపుణ్యం పెంపొందింపజేసి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి జరిగే బృహత్తర యజ్ఞానికి ముహూర్తం ఖరారు అయ్యింది. పెళ్లికి ఎందుకు తొందర నైపుణ్యం పెంచుకో ముందర అన్న నానుడిని నిజం చేస్తూ యువతలో నైపుణ్యతను పెంపొందింపచేసి ఉపాధి అవకాశాలు కల్పించడంలో టాస్క్ అడుగులు వేస్తోంది. రంగం ఏదైనా ప్రాంతం ఏమైనా... నైపుణ్యం లేనిదే రాణించలేరు. ఒక్కో ఉద్యోగానికి వేల మంది పోటీ పడుతున్న ప్రస్తుత తరుణంలో నైపుణ్యం లేనిదే ఏ ఒక్కరికి ప్రయివేటులోను ఇటు ప్రభుత్వ రంగంలోనూ ఉద్యోగం రాగడం అరుదు. అందుకే టాస్క్ సిఓఓ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి యువత లో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసి సాన





పెట్టే ప్రయత్నంలో ఉన్నారు. మహిళలు పురుషులు ఎవరైనా సరే ఉద్యోగం కోసం ఇక నుండి వెంపర్లాడాల్సిన అవసరం లేదు. టాస్క్ సారథ్యంలో స్కిల్ సెంటర్లలో శిక్షణ పొందితే అనేక కంపెనీల లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. ఇలా శిక్షణ పొంది నైపుణ్యం సొంతం చేసుకుంటే ప్రభుత్వ రంగంలోనే ఉద్యోగం పొందాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం రంగంలో కంటే మూడు రెట్లు ఎక్కువగా జీతభత్యాలు పొందే అవకాశాలు ప్రయివేటులో వస్తాయి. మనం చేయవలసిందల్లా స్కిల్ సెంటర్లలో వారిలో దాగివున్న నైపుణ్యానికి పదును పెట్టాల్సిన అవసరం ఉందని పలువురు డాక్టర్లు, మేధావులు, లెక్చరర్లు సూచిస్తున్నారు.

శ్రమ జీవులకు కేరాఫ్ పాలమూరు

ఉమ్మడి పాలమూరు జిల్లా అనగానే అందరికీ వలసలు గుర్తుకు వస్తాయి. ఒకప్పుడు ఆకలి చావులకు నిలయంగా ఉన్న పాలమూరు ప్రాజెక్టులు పూర్తయిన తర్వాత వ్యవసాయంలో కొంత మార్పు వచ్చింది. జిల్లా రాష్ట్ర సరిహద్దులు దాటి వలస పయే పాలమూరు యువత శ్రమ చేయడంలో దిట్టలు. భారీ క్వారీలు గుహల లో ప్రాజెక్టులు భవన నిర్మాణ రంగంలో వీరు ఎక్కువగా నైపుణ్యంగా చేస్తారు. ఇలాంటి శ్రమజీవులకు నైపుణ్యం కల్పిస్తే ఆర్థికంగా ఎదుగుతారు. అందుకే వీరికి నైపుణ్యం కల్పించే దిశగా టాస్క్ అడుగులు వేస్తోంది. భవన నిర్మాణం భారీ ప్రాజెక్టులు విద్య వైద్యం ఐటి ఇంజనీరింగ్ పంచాయతీ రాజ్ తదితర రంగాలలో ఉపాధి అవకాశాల కోసం టాస్క్ ద్వారా శిక్షణ పొంది ప్రయోజకులు కావాలని సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కోరుతున్నారు.

నియోజకర్గ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా ముందుకు

టాస్క్ సిఓఓ కుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి...

త్వరలో నియోజక వర్గ వ్యాప్తంగా జాబ్ రిక్రూట్మెంట్ డ్రైవ్స్ చేస్తున్నాం. దాదాపు 3000 మంది వరకు నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పనను కషి జరిగింది. ప్రముఖ ఫాక్స్ ఖాన్ కంపెనీ వారు నిర్వహిస్తున్న జాబ్ రిక్రూట్మెంట్ ప్రక్రియలో భాగంగా...సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు...బుధవారం మాసబ్ ట్యాంక్ లోని టాస్క్ కార్యాలయంలో నిర్వహించిన ఇంటర్వ్యూల ప్రక్రియ కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం చౌదర్ పల్లి నుండి పాల్గొన్న 16 మంది మహిళలు విజయవంతంగా ఇంటర్వ్యూస్ ప్రక్రియ పూర్తి చేసుకొని ప్రముఖ బాక్స్ ఖాన్ కంపెనీ లో ఉంద్యోగ అవకాశాలు పొందడం జరిగింది... ఈ సందర్భంగా..టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ..ఉద్యోగ అవకాశాలు అందించడానికి ముందుకు వచ్చిన ఫాక్స్ కాన్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ...నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్యంగా మహిళల కోసం ప్రత్యేక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పనే ధ్యేయంగా జాబ్స్ రిక్రూట్మెంట్ డ్రైవ్స్ నిర్వహించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం ఉన్నారు. నియోజవర్గ వ్యాప్తంగా దాదాపుగా 3000 మంది వరకు మహిళలు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేశారు. ఈ వారంలోనే మహిళలు కుట్టుమిషన్ల ద్వారా శిక్షణ పొందే కార్యక్రమం మొదలు పెట్టనున్నాం. దీంతో హైదరాబాద్ వంటి నగరాలలో ఎంబ్రాయిడింగ్, టైలరింగ్ వంటి వాటిలో ఉపాది ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశాలు ఉన్నాయి.





ముగిసిన సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాలు

- గుండెల్లోకి దూసిపోయేలా పాటలు అల్లాలి
- లక్ష సెల్ఫీలే విద్యార్థుల లక్ష్యం కావాలి
- సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ

నవ తెలంగాణ మహబూబ్ నగర్

పేదలు, కష్టజీవులు, కార్మికులు,, శ్రామిక వర్గాల గుండెల్లోకి దూసుకుపోయేలా పాటలు నేటి తరం కవులు రచయితలు కళాకారులు అల్లాలని ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు.గురువారం జిల్లా జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాలు ఉత్సాహంగా విజయవంతంగా ముగిసినట్లు సుద్దాల హనుమంతు సాంస్కతిక ఉత్సవాల వేదిక ప్రధాన కార్యదర్శి వి కురుమూర్తి ప్రకటించారు. నేడు ప్రారంభ సభకు



అధ్యక్షులు బెక్కెం జనార్ధన్ అధ్యక్షత వహించగా ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ మా నాన్న సుద్దల హనుమంతరావు పేరుతో జరుగుతున్న ఈ ఉత్సవాలలో పిల్లలు పాడుతున్న పాటలు నాటికలు చూస్తుంటే పిల్లలు కాదు పిడుగుల కనిపిస్తున్నారని తెలిపారు. ఈ పాలమూరు నేల ఎన్నో కష్టాలు, కన్నీళ్లు నుంచి కవిత్వం కళాకారులు కవులు పుట్టారని గుర్తుచేశారు. ఉమ్మడి జిల్లాలోని గద్వాల ప్రాంతంలో నేను మొట్టమొదటిసారిగా కవి సమ్మేళనంకు వస్తే స్వాగతానికి పరిచిన ఎర్రటి కార్పెట్ మడత పెడుతూ కళాకారు నడుచు వస్తున్న దశ్యం ఆడవాళ్ళ నుదుటిపై ఎర్రని తిలకంలా కనిపించిందని వారు అభివర్ణించారు.

తెలంగాణలో మొట్టమొదటిసారిగా ఇక్కడ ప్రారంభించిన ఈ ఉత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని వేదిక ప్రధాన కార్యదర్శి వి కురుమూర్తి తెలిపారు. రెండు రోజులుగా జరుగుతున్న జానపద నత్యాలు వెస్ట్రన్ డాన్స్ కోలాటం బతుకమ్మ జానపద గేయాలు ఏకపాత్రాభినయం లఘు నాటికలు చిత్రలేఖనం కవి సమ్మేళనం సీనియర్ జూనియర్ విభాగాలలో విజేతలుగా నిలిచిన ప్రథమ ద్వితీయ తతీయ బహుమతులు మెడల్స్ తో నిర్వాహకులు సత్కరించారు. పాల్గొన్న ప్రతి వ్యక్తికి ప్రశంస పత్రాలు అందించారు.







